ప్రతిపక్షం

www.prathipaksham.in

గురువారం 25.12.2025 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 275 పేజీలు:10 | ₹5

@prathipaksham | prathipaksham tv telugu



పల్లెల్లో యువ రాజకీయం

- గ్రామ ప్రథమ పౌరులుగా 'యువత'
- ఎస్సీ, ఎస్టీ, బీసీలు 86 శాతం మంది
- పురుషులు 50 %, మహిళలు 49%
- సగటు వయసు 41.5 ఏళ్లు

మాణిక్యప్రభు, గుర్రంపల్లి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్24 : గ్రామాల్లో యువత రాజకీయం మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో యువత అత్యధిక స్థానాల్లో గెలిచారు. గతంలో మాదిరికాకుండా ఈ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో యువతీ, యువకులు పోటీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన పెద్దలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకురాలేదు. అన్ని గ్రామాల్లో సైతం యువతీ, యువకులు ఎన్నికల్లో తలపడ్డారు. తలపడి గెలిచిన 'యువత' గ్రామాల అభివృద్ధికి స్కెచ్ వేసుకొని ముందుకు సాగుతున్నారు. ప్రమాణ స్వీకారం చేయకముందే పలు గ్రామాల్లో ని 'పంచాయితీ' కార్యాలయాలనుకొత్తగా ముస్తాబు చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కార్యక్రమాలకు స్వీకారం చుట్టారు. ఇక ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఎమ్మెల్యేలకు తమ గ్రామాలకు చెందిన సమస్యలను పరిష్కరించాలంటూ చాత్తాడంత లీస్టు అందజేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలు 86 శాతం మంది

ఇదిలా ఉండగా గెలిచిన వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు 86 శాతం మంది ఉన్నారు. 13.6 శాతం మంది అన్ రిజర్వ్ అభ్యర్థులు గెలిచారని రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. విజేతలైన 12,702 మందికిగానూ 4,946(36.9 శాతం) మంది బీసీలు కాగా, ఎస్టీలు 3,726(29.3 శాతం), ఎస్సీలు 2,308(18.2 శాతం) మంది కాగా 1,722(13.6 శాతం) మంది జనరల్ కేటగిరీ వారని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలలో అత్యధిక స్థానాలు యువతే గెలుపొందిందని వెల్లడించింది. మొత్తం సర్పంచుల్లో 50.3 శాతం మంది పురుషులు కాగా, 49.7 శాతం మంది మహిళలు ఉన్నారు. తమకు రిజర్వ్ అయిన వాటి కంటే అధికంగా 166 స్థానాల్లో మహిళలు గెలిచినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొంది.

పంచాయతీ ఎన్నికల చిత్రం

రాష్ట్రంలో 12,728 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 11,497 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇందులో 1,205 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 21 చోట్ల ఎవరూ నామినేషన్లు వేయనేలేదు. ఐదు చోట్ల ఎన్నికలపై కోర్టు స్టే విధించింది. ఈ ఎన్నికలో 85.30 శాతం మొత్తం పోలింగ్ జరగ్గా ఒక్కచోట కూడా రీపోలింగ్ అనేది జరగలేదు. పోలింగ్ ఎక్కువగా జరిగిన జిల్లాల్లో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 92.33 శాతం పోలింగ్ నమోదైంది. సంఖ్యాపరంగా చూస్తే మాత్రం నల్గొండ జిల్లాలో అత్యధికంగా 9.02 లక్షలకు పైగా ఓట్లు పోలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా సగటు మెజార్టీ 112 ఓట్లు కాగా, 288 చోట్ల అభ్యర్థులు 5 కంటే తక్కువ ఓట్ల తేడాతో విజయం సాధించారు. 4,500 కంటే ఎక్కువ పంచాయతీల్లో 100 ఓట్ల కన్నా తక్కువ తేడాతో అభ్యర్థులు గెలుపొందారు. చెల్లని ఓట్ల సగటు 22 శాతంగా ఉండగా, అది గెలుపు మార్జిన్ కంటే ఎక్కువగా ఉంది. అనేక స్థానాల్లో చెల్లని ఓట్లు ఫలితాలను

...:: మిగతా 2లో



కేసీఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 2029 ఎన్నికల్లో 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 87 సీట్లతో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తా, 150 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 100 కు పైగా స్థానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తానంటూ సీఎం రేవంత్ సవాల్ విసిరారు. 'ఇదే నా సవాల్.. చేతనైతే కాస్కో బిడ్డా' అంటూనే నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం.. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కు అధికారం ఇక కల్లనే అంటూ హెచ్చరించారు.

కేసీఆర్‌వి సోయి లేని మాటలు

చీరి చింతకు కట్టి చింతమడకకు పంపిస్తాం మా సర్పంచులు తలుచుకుంటే అంతే సంగతులు

- అసెంబ్లీ వేదికగా చర్చిద్దాం రండీ
- మీలాగ పాస్‌పోర్టు బ్రోకర్ ను కాదు
- తోలు తీసుడు కాదు.. మీ తోలు జాగ్రత్త
- మాకు మాటలు రాక కాదు..
- మర్యాద ఉండదని మాట్లాడటం లేదు
- 2029 ఎన్నికల్లో 87 సీట్లతో మళ్లీ కాంగ్రెస్ దే అధికారం
- ఇదే నా సవాల్.. చేతనైతే కాస్కో బిడ్డా
- కేసీఆర్‌వ్యాఖ్యలపై మండిపడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 'కొడంగల్'లో కొత్త సర్పంచ్లకు సన్మానం

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్24: బీఆర్ఎస్‌అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'కేసీఆర్‌వి సోయి లేని మాటలు... స్థాయి లేని విమర్శలు అంటూ' ఎద్దేవా చేశారు. చాలా రోజుల తరువాత బయటకు వచ్చి తోలు తీస్తానని కేసీఆర్ మాట్లాడుతున్నాడని, మా సర్పంచులు చీరి చింతకు కట్టి చింతమడకకు పంపిస్తారు జాగ్రత్త అని హెచ్చరించారు. కేసీఆర్‌ఒక్కటైనా ప్రజలకు పనికొచ్చే మాటలు మాట్లాడలేదని ఆరోపించారు. పదేండ్లు పాలమూరుపై పగబట్టి, పాలమూరు అభివృద్ధిని అడ్డుకున్నాడంటూ ధ్వజమెత్తారు. కేసీఆర్‌నలభై ఏండ్ల అనుభవంతో మాట్లాడే మాటలు ఇవేనా ? అంటూ ప్రశ్నించారు. మాకు మాటలు రాక కాదు, మర్యాద ఉండదని మాట్లాడటం లేదని సీఎం అన్నారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా అంటున్నాడని, ఇదేం దుబాయ్ పాస్ పోర్ట్ బ్రోకర్ దందా కాదంటూ చురకంటించారు. నేనేం పాస్ పోర్టు బ్రోకర్ దందా చేయలేదని, అయ్య పేరు చెప్పుకుని మంత్రి పదవి తీసుకోలేదంటూ పరోక్షంగా కేటీఆర్‌పై మండిపడ్డారు. మేం కక్ష రాజకీయాలు చేమని, ఎవరి పాపాన వాళ్లే పోతారని మా పని మేం చేసుకుంటున్నామన్నారు. అయినా మా జోలికి వస్తే మా కార్యకర్తలు ఊరుకోరంటూ హెచ్చిరించారు.

2029లో మళ్లీ మా ప్రభుత్వం

కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి


...:: మిగతా 2లో



నింగిలోకి ఎల్వీఎం-3 ఎం-6

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రస్థానంలో మరో మైలురాయి చేరింది. బుధవారం ఉదయం 8:54 గంటలకు ఎల్వీఎం-3 ఎం-6 రాకెట్ ప్రయోగాన్ని నిర్వహించింది

9



ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక

కాంగ్రెస్ లోక్‌సభ సభ్యుడు ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీశాయి. ఆయన ప్రియాంక గాంధీ వాద్రాను ఇండి కూటమి ప్రధాని అభ్యర్థిగా సూచిస్తూ, ఆమె నాయకత్వాన్ని మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో పోల్చడంలో రాజకీయాలు హీటెక్కాయి.

9



నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్కృష్టపు మాటలా

- తెలంగాణ సోయిలేని కోవర్ట్ బతుకు నీది
- విధ్వంసక పాలనతో ప్రజలను చావగొడుతున్నారు
- వికృత మనస్తత్వంతో చావులు కోరుతున్నావా?
- కాంగ్రెస్ జల ద్రోహాన్ని ఎండగడతాం
- సీఎం రేవంత్ కు కేటీఆర్ కౌంటర్

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 24: జల హక్కులను కాపాడటం చేతగాక, అహంకారంతో అరుస్తున్నవా అంటూ సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్‌వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి.. సొంత జిల్లానే దగా చేస్తున్నది చాలక దగుల్బాజీ కూతలు కూస్తున్నవా అంటూ ధ్వజమెత్తారు. నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నిక్కృష్టపు మాటలా అంటూ మండిపడ్డారు. తెలంగాణ సోయిలేని.. రాష్ట్రప్రయోజనాలను రక్షించలేని కోవర్ట్ బతుకు నీది అంటూ రేవంత్‌పై విరుచుకుపడ్డారు. అడ్డంగా దొరికిపోవడం, ఆగమాగం కావడం, అడ్డదిడ్డంగా వాగడం నీకు అలవాటే కదా అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. ఆస్తి కోసం సొంత చెల్లిని మెడలు పట్టుకుని బయటకు నెట్టిన వ్యక్తి కేటీఆర్ అని, ఆమెకే

...:: మిగతా 2లో



ఫోన్ ట్యాపింగ్ కేసులో

షాకింగ్ ఆధారాలు

- కీలక ఆధారంగా పెన్‌డ్రైవ్
- పెన్‌డ్రైవ్‌లో వందల కొద్దీ ఫోన్ నెంబర్లు
- సాలిడ్ ఎవిడెన్స్ అంటున్న సిట్ అధికారులు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 24: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ కొనసాగుతోంది. ఇక ట్యాపింగ్ కేస్‌లో ఓ పెన్ డ్రైవర్ కీలక ఆధారంగా మారింది. పెన్ డ్రైవ్ చుట్టూనే సిట్ విచారణ కొనసాగుతోంది. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన టైంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. పెన్‌డ్రైవ్‌లో వందల కొద్దీ ఫోన్ నెంబర్లు గుర్తించారు. రాజకీయ నేతలు, జర్నలిస్టులు, హైకోర్టు జడ్జీల ప్రొఫైల్స్‌ను పెన్ డ్రైవ్‌లో స్టోర్ చేసినట్టు గుర్తించారు. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ సిట్ విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పెన్ డ్రైవ్ ద్వారానే ట్యాపింగ్‌కు గురైన ఫోన్ నెంబర్లను సిట్ గుర్తించింది. ప్రభాకర్ రావు టీమ్ అన్ని ఆధారాలు ధ్వంసం చేసినా ఈ పెన్ డ్రైవ్‌ను సిట్ స్వాధీనం చేసుకుంది. కేస్ ప్రూవ్ చేయటానికి ఈ పెన్ డ్రైవ్ సాలిడ్ ఎవిడెన్స్ అని సిట్ అధికారులు చెబుతున్నారు. ఎల్లుండి వరకు ప్రభాకర్ రావ్ నుంచి పూర్తి వివరాలను సిట్ అధికారులు సేకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



ఆర్మీ క్యాంప్‌పై కాల్పులు.. అధికారి మృతి

జమ్ము కశ్మీర్ లోని మిలిటరీ క్యాంప్ లో జరిగిన కాల్పుల ఘటనలో ఓ ఆర్మీ అధికారి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన సాంబా జిల్లాలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

9

రైతు యాంత్రీకరణ పథకం పునఃప్రారంభం

- జనవరిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందచేత
- తుల నుండి దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు
- శాటిలైట్ ఇమెజ్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి
- ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకోవాలి
- సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి
- వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో



హైదరాబాద్, డిసెంబర్24: జనవరి నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా రైతు యాంత్రీకరణ పథకాన్ని పునఃప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని వ్యవసాయశాఖ అధికారులను తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వంలో ఆపేసిన కేంద్ర ప్రభుత్వ పథకాలలో ఒక్కొక్కటిగా తమ ప్రభుత్వం పునరుద్ధరిస్తుందని, ఇప్పటికే జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా పప్పు దినుసుల విత్తనాలను సబ్సిడీపై అందించడం జరిగిందని గుర్తుచేశారు. ఇక ఇప్పుడు రైతు యాంత్రీకరణ

...:: మిగతా 2లో



నేను కాంగ్రెస్ పార్టీలనే ఉన్నా..

- గ్రేటర్‌ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తా
- ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు

తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నానంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దానం వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతున్నాయి. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, కాంగ్రెస్ ఎమ్మెల్యేనే అని దానం నాగేందర్ కుండబద్దలు కొట్టారు.

...:: 3లో




ఆత్మగౌరవం విషయంలో రాజీ పడను

- బీఆర్ఎస్ ఎందుకు సస్పెండ్ చేశారో ఇప్పటికీ చెప్పలేదు
- జనం సమస్యలే జాగృతి అజెండా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ఆత్మగౌరవం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తాను తెలంగాణ ప్రజల బాణాన్ని, ఎవరో ఆపరేట్ చేసే వ్యక్తిని కాదు, బీఆర్ఎస్ నుంచి తనను ఎందుకు సస్పెండ్ చేశారో ఇప్పటికీ కారణం చెప్పలేదని, ఎలాంటి వివరణ ఇవ్వలేదని వ్యాఖ్యానించారు.

...:: 2లో



ఢిల్లీలో నేను ఉండలేను..

దేశరాజధాని ఢిల్లీలో ఏటా శీతాకాలం సమయంలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరస్థాయిలో ఉంటాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వాయు కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.

9

రాష్ట్రీయం

పల్లెల్లో యువ రాజకీయం

మొదటిపేజీ తరువాయి

ప్రభావితం చేశాయనే చెప్పాలి. ఎన్నికల ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంలో కరీంనగర్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.

సగటు వయసు 41.5 ఏళ్లు మాత్రమే...

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన విజేతల సగటు వయసు 41.5 సంవత్సరాలు మాత్రమే. అత్యంత పిన్న వయసు 21 కాగా అత్యధికం 95 ఏళ్లు. ఇక 18 నుంచి 29 ఏళ్ల సర్పంచులు 1,100 మందికి పైగా ఉన్నారు. 30 -39 ఏళ్ల వారు 4,305 మంది ఉన్నారు. 40- 49 ఏళ్ల వారు 3,764 మంది కాగా, 50- 59 ఏళ్ల మధ్యవారు 1,700 మందికి పైగా ఉన్నారు. 60 ఏళ్లు దాటిన వారు 600 మందికి పైగా ఉన్నారు. విజేతల్లో 1,441 మంది గృహిణులు ఉండగా, 270 మంది వ్యాపారులు, 60 మంది ప్రైవేటు ఉద్యోగులు, 30 మంది వృత్తి నిపుణులు, 20 మంది విశ్రాంతి ఉద్యోగులు ఉన్నారు. 10 మంది విద్యార్థులు, మిగిలిన సర్పంచులు ఇతర వృత్తుల వారు ఉన్నారు.

అభ్యర్థుల వ్యయాలపై నివేదికకు ఆదేశం..

సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు అందరి ఖర్చుల వివరాలపై వెంటనే నివేదికలు రూపొందించి ఇవ్వాలని వ్యయ పరిశీలకులను రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మకరంద్ ఆదేశించారు. మంగళవారం ఆయన వ్యయ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. నివేదికలను సంబంధిత మండల పరిషత్, జిల్లా పంచాయతీ అధికారులకు అందజేయాలని అన్నారు.

నీటి ద్రోహంపై జవాబు చెప్పలేక నికృష్టపు మాటలా

మొదటిపేజీ తరువాయి

సమాధానం చెప్పలేనోడు నాకు సవాలు విసుతుండటం విడ్డూరంగా ఉందని కోస్గీ సభలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమమంలోనే ఆ వ్యాఖ్యలకు కౌంటర్గా కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కౌంటర్ ఇచ్చారు. నీటి హక్కులపై రాజీపడ్డ నీ నిర్వాకాన్ని బయటపెడితే తట్టుకోలేక చిల్లర డైలాగ్లతో రేవంత్ రెడ్డి చిందులు తొక్కుతున్నాడని కేటీఆర్ అన్నారు. విధ్వంసక పాలనతో ప్రజలను చావ గొడుతున్నారని, వికృత మనస్తత్వంతో చావులు కోరుతున్నావా అంటూ ఆక్షేపించారు. సభ్యత, సంస్కారం లేని నీచమైన నీ వాగుడును చూసి జనం చీదరించుకుంటున్నా.. ఛీ కొడుతున్నా ఇంకా మారవా అంటూ కామెంట్ చేశారు. పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిపోయిన ఓటుకు నోటు దొంగవు, అదే నీ స్థాయి అని అన్నారు. పనికిమాలిన శపథాలు చేయడం.. పత్తా లేకుండా పారిపోవడం నీకు వెన్నతో పెట్టిన విద్య అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. శాసనసభలో, జనసభలో ప్రతిచోటా కాంగ్రెస్ జల ద్రోహాన్ని ఎండగడతామని అన్నారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రానికి నష్టం జరగకపోతే చూస్తు వూరుకోమని, పౌరుషం గల బిడ్డలం ప్రశ్నిస్తామని అన్నారు. ఆత్మగౌరవం లేని ఢిల్లీ బానిసలం తాము కాదని, రైతన్నల హక్కులకు భంగం కలిగితే భగ్గున మండుతామని అన్నారు. తిట్లు, బూతులతో డైవర్షన్ డ్రామాలు, తమాషాలు ప్రతీసారి నడవవని హితవు పిలికారు. జనం అన్నీ గమనిస్తున్నారని, సందర్భం వచ్చినప్పుడు తొక్కి నార తీస్తారని పేర్కొన్నారు. 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని.. మళ్లీ వందేండ్ల దాకా పుట్టగతులు లేకుండా పాతిపెట్టడం తథ్యమని కేటీఆర్ ట్వీట్ చేశారు.

రైతు యాంత్రీకరణ పథకం పునఃప్రారంభం

మొదటిపేజీ తరువాయి

పథకాన్ని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు, ఈ పథకంలో భాగంగా 1,31,000 మంది రైతులకు సబ్సిడీపై వివిధ పనిముట్లు/యంత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు. రైతు యాంత్రీకరణ పథకం కింద ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జనవరి నెలలోగా ఈ ప్రక్రియను పూర్తిచేసి, రైతులకు ఆధునిక యంత్రాలు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పథకాన్ని జనవరి మొదటి వారంలో ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ఐదేళ్ల కాలంలో రైతుబంధు పేరుతో రైతు యాంత్రీకరణ పథకాన్ని నిర్లక్ష్యం చేసిన అప్పటి ప్రభుత్వ వైఖరిని మంత్రి ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు. జిల్లా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు జనవరి మొదటి వారంలో మండలాల వారిగా పర్యటించి, రైతులకు అందుతున్న సబ్సిడీలు, యాంత్రీకరణ పథకం దరఖాస్తులు, యూరియా యాప్ అమలు తదితర అంశాలపై క్షేత్రస్థాయి ఫీడ్‌బ్యాక్ సేకరించాలని మంత్రి సూచించారు. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కారాలు అందించాలన్నారు. ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఒక్క పైసాను కూడా వృథా చేయకూడదనే ఆలోచనతో ఉన్నారని, అందుకోసం స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ ఎప్పటికప్పుడు విడుదల చేసేలా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మేరకు ఇప్పటికే కేంద్ర పథకాల కోసం స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేసి 400 కోట్లను వినియోగించడం జరిగిందని తెలియజేశారు. ఆయిల్ పామ్ వంటి దీర్ఘకాలిక ఆదాయం ఇచ్చే పంటల సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రైతులకు సబ్సిడీలు అందిస్తూ, ఆయిల్ పామ్ పంట విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇది రైతుల ఆదాయం పెంచడంలో కీలకంగా నిలుస్తుందన్నారు.

డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దుకు నిరాకరించిన హైకోర్టు

- రెండు వారాల్లోగా ప్యానెల్ లిస్టు యూపీఎస్సీ కి పంపాలని ఆదేశం



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 24: రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతంగా హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక ప్రక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.



నెలలోపు నిధులివ్వాల్సిందే

- లేకుంటే హైదరాబాద్ నడిబొడ్డున పరేడ్ తప్పదు
- రేవంత్ సర్కార్ కు కేంద్ర మంత్రి 'బండి' డెడ్ లైన్

ప్రతిపక్షం బ్యూరో, ఉత్తర తెలంగాణ, డిసెంబర్ 24: రాబోయే నెల రోజుల్లో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్లో పరేడ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. నిధులను మంజూరు చేసిన తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ సాకుతో నిధుల విడుదలలో జాప్యం చేస్తే కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సర్పంచులను గెలిపించిన గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కరీంనగర్లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో బీజేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.



వాదనలో విఫలమై, నిజాలు చెప్పే దమ్ము లేనప్పుడు వ్యక్తిగత దూషణలు మాత్రమే ఉంటాయి. రేవంత్ రాక్షస భాషను, చిల్లర చేష్టలను, వెకిలి వేషాలను తెలంగాణ సమాజం సునిశితంగా గమనిస్తోంది. అహంకారం తలకెక్కి ఉన్మాదిలా ప్రవర్తిస్తున్న ఆయనను ప్రజలు క్షమించరు.2028 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారు.

- మాజీ మంత్రి హరీశ్ రావు ట్వీట్

ఆత్మగౌరవం విషయంలో రాజీ పడను

- బీఆర్ఎస్ ఎందుకు సస్పెండ్ చేశారో ఇప్పటికీ చెప్పలేదు
- ట్రిపుల్ ఆర్‌లో పేదల భూములే బలి
- జనం సమస్యలే జాగృతి అజెండా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



ప్రతిపక్షం, యాదాద్రి భువనగిరి/భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 24: ఆత్మగౌరవం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తాను తెలంగాణ ప్రజల బాణాన్ని, ఎవరో ఆపరేట్ చేసే వ్యక్తిని కాదు, బీఆర్ఎస్ నుంచి తనను ఎందుకు సస్పెండ్ చేశారో ఇప్పటికీ కారణం చెప్పలేదని, ఉరి వేసే వ్యక్తికైనా కారణం చెబుతారని కానీ తనకు మాత్రం ఎలాంటి వివరణ ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటన సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో జాగృతి తరపున బరిలో ఉంటామని ప్రకటించారు.

బస్వాపూర్ రిజర్వాయర్‌కు చుక్క నీరు లేదు

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో భాగమైన బస్వాపూర్ రిజర్వాయర్‌కు ఇప్పటివరకు చుక్క నీరు కూడా రాలేదని కవిత తెలిపారు. 5 వేల ఎకరాల భూములు సేకరించినా, కాల్వలు పూర్తి కాలేదని, 96 ఎకరాల రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ట్రిపుల్ ఆర్‌లో పేదల భూములే బలి

ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టులో పెద్దల భూములను కాపాడేందుకు పేద రైతుల భూములను బలి పెడుతున్నారని కవిత ఆరోపించారు. నాయకుల అవినీతికి అనుగుణంగా అలైన్‌మెంట్లు పదే పదే మార్చుతున్నారని, దీనిపై హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బాధిత రైతులతో కలిసి జనవరి 5న హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని, ఆన్‌లైన్ ఉద్యమం చేపడతామని వెల్లడించారు.

ఎయిమ్స్, హాస్పిటల్స్‌పై నిర్లక్ష్యం

భువనగిరిలోని ఎయిమ్స్‌కు కేంద్రం నుంచి నిధులు వచ్చినా భవన నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయని, స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆలేరులో 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని, ఆలేరు-జనగాం మధ్య కొత్త బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని ముఖ్యమంత్రి చెప్పి మాట తప్పారని కవిత విమర్శించారు. ఫీజులు కట్టలేక విద్యార్థులను కాలేజీల్లో అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి స్వర్ణకార వీధిలో స్వర్ణకారులతో సమావేశమైన కవిత, వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో అవకాశం వస్తే పుస్తె మెట్టెలు స్వర్ణకారుల నుంచే కొనుగోలు చేసే ఫైల్‌పై తొలి సంతకం పెడతానని ప్రకటించారు. కుమ్మరి వీధిలో మొల్లమాంబ విగ్రహానికి నివాళులర్పించి కుమ్మరుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూదాన్ పోచంపల్లిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద చేనేత కార్మికులతో కలిసి కవిత ధర్నా నిర్వహించారు. చేనేత కార్మికులు కళాకారులని పేర్కొన్న ఆమె, యారన్ సబ్సిడీ పునరుద్ధరించాలని, రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. చేనేత రుణమాఫీకి రూ.33 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క చేనేత కార్మికుడికీ రుణమాఫీ జరగలేదని ఆమె తెలిపారు. అవసరమైతే సీఎం నివాసాన్ని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. చేనేతలు, బీసీలు రాజకీయంగా బలంగా ఎదిగితేనే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కవిత అన్నారు. "పొలిటికల్ పవర్ మాత్రమే అల్టిమేట్ పవర్" అని స్పష్టం చేశారు. తెలంగాణ సంస్కృతి కాపాడటమే జాగృతి లక్ష్యమని, పటిష్టమైన క్యాడర్‌ను నిర్మించి ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆమె ప్రకటించారు.

కేసీఆర్‌వి సోయి లేని మాటలు

మొదటిపేజీ తరువాయి

సవాల్ విసిరారు. కొడంగల్ వేదికగా సవాల్ విసురుతున్నానంటూ 2029 ఎన్నికల్లో 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 87 సీట్లతో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తా, 150 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 100 కు పైగా స్థానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొస్తానంటూ సీఎం రేవంత్ సవాల్ విసిరారు. 'ఇదే నా సవాల్.. చేతనైతే కాస్కో బిడ్డా' అంటూనే నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం.. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కు అధికారం ఇక కల్లనే అంటూ హెచ్చరించారు.

బీఆర్ఎస్, కేసీఆర్ చరిత్ర ఇక ఖతమే

పది మందిని వెనకేసుకుని పొంకనాలు కొట్టుడు కాదని, ఏ అంశంపై అయినా అసెంబ్లీలో చర్చించేందుకు మేం సిద్ధం సభకు రండి అంటూ కేసీఆర్‌కు ఆహ్వానం పలికారు. అర్థవంతమైన చర్చ చేద్దాం.. కాళేశ్వరంపై, కృష్ణా గోదావరి జలాలపై చర్చిద్దాం, టెలిఫోను ట్యాపింగ్ పై చర్చిద్దామా రండి అని అన్నారు. సొంత చెల్లిలి భర్త ఫోన్ ట్యాపింగ్ చేశారని వాళ్లింటి ఆడబిడ్డనే చెబుతోందని సీఎం తెలిపారు. సొంత చెల్లెలికి సమాధానం చెప్పలేని కేటీఆర్ నాకు సవాల్ విసురుతున్నాడంటూ ఆగ్రహించారు. మీ గ్రాండింపులకు, బెదిరింపులకు భయపడేది లేదు, తోలు తీసుడు కాదు.. మీ తోలు సంగతి చూసుకోండి అని సీఎం అన్నారు.

గ్రామాలకు సీఎం రేవంత్‌వరాల జల్లు

నూతన సంవత్సరంలో పల్లెలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. శాసన సభ్యులు, ఎంపీలు, మంత్రులతో సంబంధం లేకుండా ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. బుధవారం నారాయణపేట జిల్లా కోస్గిలో తన స్వంత నియోజకవర్గం 'కొడంగల్'లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ల సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొని, సర్పంచ్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచిలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.

కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.

కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తామని వెల్లడించారు. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తామన్న సీఎం నూతనంగా ఎన్నికైన సర్పంచిలు గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలని పిలుపునిచ్చారు. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారన్న ఆయన, గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'ఎన్నికలు ముగిశాయి, ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. తెలంగాణ రాష్ట్రానికి నాయకత్వం వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదు' అని సీఎం అన్నారు.

రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో..

ప్రతి ఇంటికి రేషన్ కార్డు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో సిఎం పర్యటించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సర్పంచ్‌లు ఇంటింటికీ వెళ్లి రేషన్ కార్డు రాని వారి పేర్లు రాసుకోవాలని సూచించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం రాని పేదల పేర్లు రాసుకోవాలని.. రైతు భరోసా అందని రైతుల వివరాలు సేకరించాలని అన్నారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కోటి మందికి ఇందిరమ్మ చీరలు.. నా ఆడబిడ్డలకు సారెగా ఇస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలకు టిఫిన్‌తో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కేసీఆర్ సీఎం అయినా.. కొడంగల్‌కు నీళ్లు రానివ్వలేదని అన్నారు. పాలమూరు, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులు పూర్తి చేయలేదని, కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. పదేళ్లలో కాంట్రాక్టర్లకు రూ.1.83 లక్షల కోట్ల బిల్లులు మాత్రం చెల్లించారు. కమీషన్ల రూపంలో రూ.వేల కోట్లు కేసీఆర్ కుటుంబం పొందిందని అన్నారు. చెప్పులు లేకుండా తిరిగిన వాళ్లకు బీఆర్ఎస్ పాలనలో బెంజ్ కార్లు వచ్చాయని,. మొత్తం రూ.8 లక్షల కోట్ల అప్పు మిగిల్చి పోయారు. తాను ఉన్నంతకాలం కేసీఆర్‌కు అధికారం దక్కనివ్వనని సిఎం రేవంత్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, ఉపఎన్నికలు.. అన్నింట్లోనూ ఓడించామని. ఇన్నిసార్లు ఓడించినా.. ఇంకా వాళ్లదే పైచేయి అంటారా? అని ప్రశ్నించారు. 2029లో అధికారం ముమ్మాటికీ కాంగ్రెస్‌దే అని ధీమా వ్యక్తం చేశారు. కొడంగల్ బిడ్డగా ఇదే తన శపథం అని పేర్కొన్నారు.

పల్లెల్లో యువ రాజకీయం

మొదటిపేజీ తరువాయి

ప్రభావితం చేశాయనే చెప్పాలి. ఎన్నికల ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంలో కరీంనగర్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.

సగటు వయసు 41.5 ఏళ్లు మాత్రమే...

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన విజేతల సగటు వయసు 41.5 సంవత్సరాలు మాత్రమే. అత్యంత పిన్న వయసు 21 కాగా అత్యధికం 95 ఏళ్లు. ఇక 18 నుంచి 29 ఏళ్ల సర్పంచులు 1,100 మందికి పైగా ఉన్నారు. 30 -39 ఏళ్ల వారు 4,305 మంది ఉన్నారు. 40- 49 ఏళ్ల వారు 3,764 మంది కాగా, 50- 59 ఏళ్ల మధ్యవారు 1,700 మందికి పైగా ఉన్నారు. 60 ఏళ్లు దాటిన వారు 600 మందికి పైగా ఉన్నారు. విజేతల్లో 1,441 మంది గృహిణులు ఉండగా, 270 మంది వ్యాపారులు, 60 మంది ప్రైవేటు ఉద్యోగులు, 30 మంది వృత్తి నిపుణులు, 20 మంది విశ్రాంతి ఉద్యోగులు ఉన్నారు. 10 మంది విద్యార్థులు, మిగిలిన సర్పంచులు ఇతర వృత్తుల వారు ఉన్నారు.

జర్నలిస్టుల విభజన నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

- అక్రెడిటేషన్‌కార్డుల జారీ జీవో 252 ను సవరించాలి
- డెస్క్‌జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ డిమాండ్



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 24: వర్కింగ్‌జర్నలిస్టులలో విభజనను తీసుకొచ్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డెస్క్‌జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌ఆఫ్ తెలంగాణ (టీజేఎఫ్‌టీ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అక్రెడిటేషన్ కార్డుల విషయంలో డెస్క్ జర్నలిస్టులు, రిపోర్టర్లును వేరు చేసేలా ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకోవడం సహేతుకం కాదని పేర్కొంది. అక్రెడిటేషన్ పాలసీ కి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 252ను సవరించాలని ప్రభుత్వానికి టీజేఎఫ్టీ విజ్ఞప్తి చేసింది. డెస్కు జర్నలిస్టులకు బస్ పాసుల విషయమై ఐఅండ్ పీఆర్ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. వివిధ పత్రికలు, ఛానళ్లలో పనిచేస్తున్న డెస్క్ జర్నలిస్టుల సమావేశం బుధవారం చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ సందర్భంగా డీజేఎఫ్టీ కొత్తగా ఏర్పాటైంది. కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు, డెస్క్ జర్నలిస్టుల సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రిపోర్టర్, డెస్క్ జర్నలిస్టులిద్దరూ వర్కింగ్ జర్నలిస్టు కిందికే వస్తారని, అలాంటిది వారిని విభజించడం సరికాదన్నారు. ఒకరు ఎక్కువ, ఇంకొకరు తక్కువ అనే వివక్ష చూపించేలా అధికారులు వ్యవహరించటం ఏంటని ప్రశ్నించారు. డెస్క్‌జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వబోమని, మీడియా కార్డుల పేరిట కొత్తగా కార్డులు జారీ చేస్తామని చెప్పడం సరికాదన్నారు. ఇది డెస్క్ జర్నలిస్టులను సెకండ్ గ్రేడ్‌కి నెట్టడమే తప్పా ఇంకోటి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి ధర్మాన్ని కాపాడేందుకు ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న డెస్క్ జర్నలిస్టులకు జీవో 252 శరాఘాతం లాంటిదేనన్నారు. పోరాడి సాధించుకున్న అక్రెడిటేషన్ హక్కును గుంజుకోవడమేనని వారు ప్రశ్నించారు. ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్న ఇండ్ల స్థలాల కేటాయింపు విషయంలో స్క్రీనింగ్ చేసేందుకే ఈ విభజన అనే అనుమానం అందరిలో ఉందని పేర్కొన్నారు. అక్రెడిటేషన్ కార్డులు, మీడియా కార్డులకు ఒకే రకమైన సంక్షేమ పథకాలు ఉంటాయని అధికారులు చెప్తున్నారని, అలాంటప్పుడు రెండు కార్డులు తీసుకురావడం ఎందుకని వారు ప్రశ్నించారు. గతంలో ఇచ్చినట్టు వర్కింగ్ జర్నలిస్టులు అందరికి అక్రెడిటేషన్ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్, టీడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి నవీన్ డబ్ల్యూఐజే రాష్ట్ర సెక్రటరీ రావికంటి శ్రీనివాస్, పలువురు సీనియర్ రిపోర్టర్లు పాల్గొని మద్దుతు ప్రకటించారు. ఈ సందనర్భంగా డీజేఎఫ్ టీ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడిగా బాదిని ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా మస్తాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రెజరర్‌గా నిస్సార్, ఉపాధ్యక్షుడిగా కేవీ రాజారామ్, జాయింట్ సెక్రెటరీగా విజయ తదితరులు ఎన్నికయ్యారు.

రాజకీయం

కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజు

ఘనంగా వన దేవతల పునఃప్రతిష్ట

- ఆదివాసీ సాంప్రదాయాలకు అనుగుణంగా పూజలు
- పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు



ప్రతిపక్షం ప్రతినిధి, ములుగు, డిసెంబర్24: ములుగు జిల్లాలోని మేడారంలో నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు పునఃప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా పటిష్టంగా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతో పాటు హాజరై పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా

మేడారం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల పునఃప్రతిష్ఠాపన జరగింది. ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేశారు. రహస్యంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఇవాళ మేడారంలో భక్తులకు వన దేవతల దర్శనాలను మధ్యాహ్నం వరకు నిలిపివేశారు. దర్శనాలకు వచ్చే భక్తులు ఒకరోజు వాయిదా వేసుకోవాలని ఈవో విజ్ఞప్తి చేసినా భక్తులు పోటెత్తారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత నుంచి దర్శనానికి అధికారులు అనుమతించారు. వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ మేడారం చేరుకొని సమ్మక్కసారలమ్మలను దర్శించుకున్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ "ఆదివాసీ జీవన విధానం, సమ్మక్కసారలమ్మ చరిత్ర. మా అస్థిత్వాలు ఇవన్నీ కూడా శిలలపై చెక్కడం జరిగింది. దీని వల్ల భవిష్యత్తులో మా అస్థిత్వాన్ని ఎవరు ఆక్రమణ చేయకుండా ఇవన్నీ ఉన్నాయి. ఈ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ఒక యజ్ఞంలా చేస్తున్నారు. కొంతమందికి ఇవన్నీ నచ్చక మా దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. అది తప్పు. ప్రకృతి ఎంత బలంగా ఉంటుందో మా దేవుళ్ల ఆశీర్వాదాలు అలాంటివి" అని అన్నారు.

సరికొత్త రూపుతో మహా జాతర

మేడారం సమ్మక్కసారలమ్మ మహా జాతరను ఈసారి సరికొత్త రూపుతో వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉపక్రమించిందని,. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి దాదాపు కోటి మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా ఉంది. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించింది. ఎన్నడూ లేనివిధంగా భారీగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. వనదేవతల గద్దెల విస్తరణ ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ పనులకే రూ.101 కోట్ల నిధులను ఖర్చు చేస్తోంది.

చారిత్రక కట్టడాల మాదిరిగా

ఆలయంలో గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా పూర్తిగా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఆకర్షణీయంగా ఉండనుంది. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలను ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున భారీ ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్కసారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేలా సౌకర్యంగా ఉండేలా ఈ ఏర్పాటు చేస్తున్నారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో పనులను చేస్తున్నారు.

ఆలయం ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే విధంగా 59 బొమ్మలు చెక్కారు. వన దేవత సమ్మక్కది రాయి బందానీ 5వ గొట్టు వంశం. వీరి ఇంటి దైవమైన ఒక కొమ్ము ఉండే దుప్పి రెండువైపులా అడవి దున్న కొమ్ములు, నెమలి ఈకలను స్వాగత తోరణానికి అగ్రభాగాన చెక్కారు. మిగతా శిలలపై 3, 4, 5, 6, 7, గొట్టుల వంశీయుల చరిత్ర, వారు పూజించిన జంతువులు, జీవనశైలిని స్పష్టంగా తెలిపే చిత్రాలను చెక్కారు.

నేను కాంగ్రెస్ పార్టీలనే ఉన్నా..

- గ్రేటర్ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తా
- ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 24: తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నానంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దానం వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతున్నాయి. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, కాంగ్రెస్ ఎమ్మెల్యేనే అని దానం నాగేందర్ కుండబద్దలు కొట్టారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన దానం నాగేందర్, అంతకుముందు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగారు. ఎమ్మెల్యేగా నెగ్గాక కాంగ్రెస్ పార్టీలో చేరి, ఆ పార్టీ గుర్తుమీద లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారని తెలిసిందేత్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి తాను కృషి చేస్తానని దానం నాగేందర్ స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న 300 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ మరియు ఎంఐఎం పార్టీల తరపున ప్రచారం చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని, తాను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు ఆయన పొలిటికల్ కెరీర్‌పై ప్రభావం చూపనున్నాయి. దానం నాగేందర్ గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ ఎంపీగా కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓటమి చెందారు. ఆయన బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే మొత్తం 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారని వారిపై స్పీకర్ అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ నేతలు పోరాటం చేస్తున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలపై విచారణ జరిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంటూ అనర్హత పిటిషన్లను ఇటీవల కొట్టివేయడం తెలిసిందే. ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, టి. ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డిలపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ డిసెంబర్ నెలలోనే కొట్టివేశారు. 1994, 1999, 2004 అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి దానం నాగేందర్ గెలుపొందారు. 2009, 2018, 2023 ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ, కర్మాగారాలు, పారిశ్రామిక శిక్షణా సంస్థల శాఖ, ఆరోగ్యశాఖ మంత్రిగా కూడా పనిచేసిన అనుభవం ఆయన సొంతం.



సీఎం రేవంత్ క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్24: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిస్టియన్ సోదరులకు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతటా క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఏసు ప్రభువు బోధనలను అనుసరించి అన్ని మతాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని సీఎం అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం ఆదర్శనీయమన్నారు.



న్యూ ఇయర్ వేడుకల్లో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు

- పోలీస్ కమిషనర్ సిపి సజ్జనార్ హెచ్చరిక


ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 24: నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ తెలిపారు. నేటి నుంచి హైదరాబాద్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డిసెంబరు 31 రాత్రి హైదరాబాద్ లోని 100 ప్రాంతాల్లోని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరుగుతాయని, తనిఖీల్లో పట్టుబడితే వాహనాలు సీజ్, రూ.10 వేలు జరిమానా ఉంటుందని సజ్జనార్ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే 6 నెలల జైలు శిక్ష విధించబడుతుందని, తనిఖీల కోసం 7 ప్లాటూన్ల అదనపు బలగాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. పబ్లు, త్రీస్టార్, ఆపై హోటళ్లలో అర్ధరాత్రి ఒంటిగంట వరకే అనుమతని, మాదకద్రవ్యాలు, అశ్లీల నృత్యాలకు యజమానులదే బాధ్యతని సూచించారు. రద్దీ ప్రాంతాలు, పార్టీ వెన్యూలు, జంక్షన్లో మఫ్టీలో 15 షీ టీమ్స్ ఏర్పాటు చేశామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర చిన్నారుల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు

- గుజరాత్ నుంచి పసిపిల్లలను అక్రమ రవాణా
- హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయం



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 24: సైబరాబాద్ పోలీసులు అంతర్రాష్ట్ర చిన్నారుల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు చేశారు. గుజరాత్ నుంచి పసిపిల్లలను అక్రమంగా తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాల ప్రాంతాల్లో లక్షల రూపాయలకు విక్రయిస్తున్న ముఠా సభ్యులను గుర్తించి అరెస్టు చేశారు. అక్రమంగా శిశువులను కొనుగోలు చేసి అమ్ముతున్న గ్యాంగ్‌కు చెందిన 11 మందిని అరెస్ట్ చేసి.. వారి నుంచి ఇద్దరు నవజాత శిశువులను సురక్షితంగా రక్షించారు. మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శిశువులను విక్రయిస్తున్న సమయంలో ప్రధాన నిందితుడితో పాటు అతని అనుచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని మాదాపూర్ జోన్ డీసీపీ రితిరాజ్ వెల్లడించారు. ఈ ముఠా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులతో గ్రూపుగా ఏర్పడి శిశు అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో అత్యంత పేద కుటుంబాలను గుర్తించి, తమ పిల్లలను పోషించలేమన్న వారి బలహీనతను ఆసరాగా చేసుకుని.. వారికి భారీ మొత్తం నగదులు ఆఫర్ చేసి శిశువులను కొనుగోలు చేస్తారు. సైబరాబాద్ స్పెషల్ పోలీస్ టీమ్స్.. గుజరాత్‌కు చెందిన ఏజెంట్లతో సంప్రదింపులు జరుపుతూ ఈ అక్రమ రవాణా వ్యవహారాన్ని గుర్తించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి పసిపిల్లలను రక్షించి సురక్షిత కేంద్రాలకు తరలించారు. ఈ వ్యవహారంలో కేసు నమోదుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ముఠాకు మరిన్ని లింకులు ఉన్నాయనే అనుమానంతో గుజరాత్ పోలీసులతో సమన్వయం చేస్తూ విచారణ చేపట్టారు. పిల్లలు లేని సంపన్న కుటుంబాలకు ఒక్కో శిశువును సుమారు రూ.15 లక్షలకు విక్రయిస్తూ భారీగా అక్రమ లాభాలకు తెరలేపారు. ఈ మొత్తం ప్రక్రియను మధ్యవర్తుల సహాయంతో ఓ పక్కా ప్లాన్డ్ చైన్‌గా నడుపుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వి. బాబు రెడ్డి ఐవీఎఫ్ ఏజెంట్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. చిన్నారుల అక్రమ రవాణాకు సంబంధించి ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే 100 లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో

దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉండాలి

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- రవాణా శాఖ అధికారుల సమీక్షా సమావేశం

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్24: జనవరి 1 నుండి నెల రోజుల పాటు జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాల్లో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టాలని, అందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ అధికారులతో జరిగే జూమ్ సమావేశంలో పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుండి రాజధాని వరకు ఉన్న ప్రతి స్కూల్, కాలేజీలలో రవాణా శాఖ అధికారి స్వయంగా వెళ్లి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల 20 మంది వరకు మరణిస్తున్నారని మరణాల రేటును జీరో కి తగ్గించడమే లక్ష్యంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్లను భాగస్వామ్యం చేసి వారిని జనవరి 26 న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంస పత్రంతో సత్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులను, నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు పాల్గొనేలా ఆర్టీఏ సభ్యులు ఆహ్వానించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, రమేష్ , శివ లింగయ్య, డీటీసీలు, ఎంవీఐలు, ఏఎంవీఐలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నాన్ కేడర్ అధికారుల బదిలీలు

- 8 మంది అధికారులను బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్24: పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న అధికారులకు పోస్టింగ్లు లభించగా మరికొందరు ట్రాన్స్ ఫర్ అయ్యారు. ఈ మేరకు 8 మంది అధికారులకు స్థానచలనం కల్పిస్తూ డీజీపీ ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు. కే. ప్రసాద్ ను ఎస్పీ, హైదరాబాద్ నుంచి సీఐడీ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఐ. పూజ ప్రిన్సిపల్ పీటీసీ, వరంగల్ నుంచి తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఎస్. రవి చంద్ర అదనపు డీసీపీ, ఎస్బీ రాచకొండ నుంచి అదనపు ఎస్పీగా, ఎస్. సూర్యనారాయణ అదనపు ఎస్పీ, తెలంగాణ సప్లైస్ కార్పొరేషన్ నుంచి ఏసీబీ డీజీ ఆఫీస్‌కు అటాచ్ అయ్యారు. టీ. గోవర్ధన్ అదనపు డీసీపీ హైదరాబాద్ వెస్ట్‌జోన్ నుంచి ఎస్వోటీ అదనపు డీసీపీగా, జీ. నరేందర్ అదనపు ఎస్పీ (వెయిటింగ్ లిస్ట్) నుంచి ఇంటలిజెన్స్ అదనపు ఎస్పీగా వెళ్లారు. ఎమ్. సుదర్శన్ అదనపు ఎస్పీ సీఐడీ నుంచి సైబరాబాద్ అదనపు డీసీపీగా, కే. వెంకటలక్ష్మి ఎస్పీ సీఐడీ నుంచి హైదరాబాద్ సిటీ డీసీపీగా బదిలీ అయ్యారు.

గ్రామీణ మహిళలకు అండగా ఎస్‌హెచ్‌జీ భవనాలు

- గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్24: గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాలు, ఫెడరేషన్‌లకు శాశ్వత వేదికగా నిలిచే భవనాల నిర్మాణానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతానికి ఇది చారిత్రాత్మక ముందడుగు అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండటంతో గ్రామ సంస్థల, ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ల కోసం శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలని, మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వానికి ఎంతో కాలంగా విజ్ఞప్తి చేస్తున్న నేపథ్యంలో నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఒక్కో భవనానికి గరిష్టంగా రూ.10 లక్షల వరకు వ్యయం చేయనున్నారు. 200 గజాల్లో, కనీసం 552 చదరపు అడుగుల్లో భవనం ఉండేలా డిజైన్ సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ మహిళలు కేవలం పొదుపు సంఘాలకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి, నిర్ణయాధికార కేంద్రాలుగా ఎదగాలని అన్నారు. అందుకే ప్రతి గ్రామంలో ఎస్హెచ్‌జీ ఫెడరేషన్ భవనం ఉండాలని, మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, పీఆర్ఆర్ డీ అధికారులు కచ్చితంగా అమలు చేసి, మహిళా సంఘాల బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.



పెండింగ్‌లో పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

- వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ

ప్రతిపక్షం, హైదరాబాద్, డిసెంబర్21: ఉమ్మీద్ సెంట్రల్ పోర్టల్‌లో మిగిలి ఉన్న వక్ఫ్ సంస్థల ధృవీకరణ, ఆమోదానికి సంబంధించి తెలంగాణ వక్ఫ్ బోర్డు అధికారులు, సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, బోర్డు సభ్యులు సయ్యద్ అక్బర్ నిజాముద్దీన్ హుస్సేనీ, సయ్యద్ అబుల్ ఫతే బందగీ బాద్షా ఖాద్రీ, తెలంగాణ వక్ఫ్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి పాల్గొన్న ఈ సమావేశంలో ఇప్పటివరకు పూర్తయిన పనులపై సమీక్ష నిర్వహించారు. తదుపరి కార్యాచరణపై చర్చించి, అమలు సమయంలో తలెత్తే సవాళ్లను గుర్తించి, కాలపరిమితులను చైర్మన్ ఈ సందర్భంగా నిర్దేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెద్ద వక్ఫ్ భూములకు సంబంధించిన నమోదులు చేసేటప్పుడు, వాటి సున్నితత్వం, చట్టపరమైన చిక్కులను దృష్టిలో ఉంచుకుని, జాగ్రత్త వహించాలని సూచించారు. తెలంగాణలోని పాత 10 జిల్లాలన్నింటికీ జిల్లా వారీగా బృందాలను ఏర్పాటు చేయాలని, ఉమ్మీద్ సెంట్రల్ పోర్టల్‌లో పని తక్షణమే ప్రారంభించాలని కూడా ఆదేశించారు. సామాన్య ప్రజలు, వక్ఫ్ వాటాదారుల సౌకర్యార్థం, వక్ఫ్ సంస్థల నమోదును సులభతరం చేయడానికి హైదరాబాద్‌లోని హజ్ హౌస్ భవనంలో ఉమ్మీద్ సెంట్రల్ పోర్టల్ కౌంటర్లను తిరిగి ప్రారంభించాలని చైర్మన్ ఆదేశించారు. మత సంస్థలను పరిరక్షించడానికి, వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన భవిష్యత్ వ్యాజ్యాలను నివారించడానికి ఉమ్మీద్ పోర్టల్‌పై సమగ్ర అవగాహన ప్రచారాన్ని కల్పించాల్సిన అవసరాన్ని చైర్మన్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ ఆస్తుల పారదర్శకత, రక్షణ సమర్థవంతమైన నిర్వహణకు ఉమ్మీద్ సెంట్రల్ పోర్టల్ చాలా కీలకమని చైర్మన్ పునరుద్ఘాటించారు.

“



రేపిస్టులకు బెయిల్ ఇవ్వడం, బాధితులను క్రిమినల్స్‌గా చూడటం ఏ విధమైన న్యాయం. నిందితుడికి బెయిల్ ఇవ్వడంపై నిరసన వ్యక్తం చేస్తున్న “ఉన్నావ్” అత్యాచార బాధితురాలితో అధికారులు వ్యవహరించిన తీరు కరెక్టేనా? న్యాయం కోరడమే ఆమె చేసిన తప్పా? బాధితురాలిని పదేపదే వేధించారు. ఇప్పటికీ ఆమె భయపడుతూనే బతుకుతున్నారు. నిందితుడికి బెయిల్ ఇవ్వడం సిగ్గుచేటు.
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.

ఓపెన్ వాయిస్

రాజకీయాల్లో జెన్ జడ్ ప్రభావం

జెన్ జడ్.. ఇటీవల ఈ పదం ఎక్కువగా వినిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా జెన్ జెడ్ యువత రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. బంగ్లాదేశ్, నేపాల్‌ల్లో ప్రభుత్వ మార్పుల్లో వీరి ప్రభావం కనిపించింది. ఇదే నేపథ్యంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జెన్ జెడ్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మార్చి 14న జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని జెన్ జెడ్ థీమ్‌తో నిర్వహించనున్నారు. యువతను ఆకర్షించి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం. ఉద్యోగాలు, పారదర్శకత కోరే జెన్ జెడ్ ప్రజాస్వామ్యంలో మార్పులు తీసుకురాగలదా చూడాలి. ప్రపంచవ్యాప్తంగా జెన్ జెడ్ యూత్ ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు కొన్ని వార్తా సంస్థలు తెలుపుతున్నాయి. ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ అంశాల్లో ఈ యువత తమ ప్రభావంతో స్థితిగతులను మార్చి వేస్తున్నట్లు కొందరు మేధావులు అభిప్రాయపడుతున్నారు. గతంలో నేపాల్ రాజకీయాల్లో, బంగ్లాదేశ్ ప్రభుత్వం కూల్చడంలో జెన్‌జీ యూత్ ఎక్కువగా ప్రభావం చూపిందని తెలుస్తోంది. అయితే తాజాగా ఆంధ్రప్రదేశ్ లో జరిగిన జన సేన సమావేశంలో కూడా ఆ పార్టీ అధినేత మాట్లాడుతూ జెన్ జెడ్ యూత్ పై ఎక్కువగా ఫోకస్ చేయాలని అన్నారు. దీంతో జెన్ జెడ్ ప్రభావం రాజకీయ రంగంలో ఎంత ఉందో అర్థమవుతుంది. అసలు ఈ జెన్ జెడ్ యూత్ అంటే ఎవరు?1997 నుంచి 2012 వరకు జన్మించిన వారు ఇప్పుడు యవ్వనంలోకి వచ్చారు. వీరిని జెన్ జెడ్ యూత్ అని అంటారు. ఈ యువత ఎక్కువగా సోషల్ మీడియాను ఉపయోగిస్తూ ఉంటుంది. సోషల్ మీడియాను ఉపయోగించడం మాత్రమే కాకుండా తమ అభిప్రాయాలను వెంటనే వ్యక్తం చేయడం, సామాజిక పరిస్థితులపై విశ్లేషణ చేయడం, తప్పు, ఒప్పు ల గురించి చర్చించడం తీవ్రమైంది. ఎక్కువగా సామాజిక మాధ్యమాల్లో సమాజంలో జరిగే పరిస్థితులపై వీరు వెంటనే తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. అంతేకాకుండా ఎక్కడ ఏ చిన్న విభిన్న పరిస్థితి ఏర్పడిన దానిని వీడియో తీసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తారు. ఇలాంటి యూత్ వల్ల ప్రస్తుత ప్రపంచ పరిస్థితులపై ఎక్కువగా ప్రభావం పడుతుందని అంటున్నారు. గతంలో నేపాల్లో యూట్యూబ్ కంటెంట్పై పరిమితులు విధించడంపై యువత పెద్ద ఎత్తున ఆందోళన చేసిన విషయం తెలిసిందే. వీరి ఆందోళనతోనే అక్కడి ప్రధాని దేశం విడిచి వెళ్లిపోయిన పరిస్థితి ఏర్పడింది. అంటే సాధారణ ఉద్యమాలకు భిన్నంగా వీరి ఆందోళన తీవ్రతరంగా ఉంటుంది. ర్యాలీలు, సమావేశాల ద్వారా మాత్రమే కాకుండా సోషల్ మీడియా ద్వారా వీరి ఉద్యమాన్ని ఉధృతం చేస్తారు. ఒక సమాచారాన్ని చాలామందికి చేరవేయడంలో వీరి పాత్ర ఎక్కువగా ఉంటుంది. ఆ తర్వాత బంగ్లాదేశ్ లోను అలజడి రేపిన యువత జెన్ జెడ్ యువతదే ఎక్కువ అని అంటున్నారు. తాజాగా పవన్ కళ్యాణ్ నిర్వహించిన జనసేన సమావేశంలోనూ జెన్ జెడ్ యూత్ పై ఎక్కువగా ఫోకస్ చేయాలని అభిప్రాయపడ్డాడు. యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రస్తుత తరం యువత (జెన్‌జీ) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కావద్దని కేటీఆర్ సూచించారు. సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలన్నారు. జెన్‌జీ శక్తిని తక్కువ అంచనా వేయద్దని పాలకులను హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల అటవీ భూమిని అమ్మాలని ప్రయత్నిస్తే, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పోరాడి ప్రభుత్వ మెడలు వంచిన విషయాన్ని గుర్తుచేశారు. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ భూముల విక్రయాన్ని నిలిపివేసిందన్నారు. ఇదే జెన్‌జీ పవర్ అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవన్నారు. అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు. కానీ 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగింది. ఇవాళ చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నాం" అన్నారు.

ప్రతిపక్షం
హైదరాబాద్,
గురువారం
25.12.2025

బ్రిటిష్ వలస పాలకులతో పోరాడిన వేలు నాచ్చియార్

భారతదేశంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన రాణులలో రాణి వేలు నాచ్చియార్, కిట్టూర్ రాణి చెన్నమ్మ, రాణి ఝాన్సీ లక్ష్మీబాయి, బేగం హజ్రత్ మహల్ మరియు రాణి అబ్బక్క చౌతాలను ప్రముఖులుగా ప్రస్తావించవచ్చు. అయితే, వీరందరిలోకి బ్రిటిష్ వారితో ప్రప్రథమంగా 1780లో తలపడింది మాత్రం రాణి వేలు నాచ్చియార్. ఆమెను తమిళులు 'వీరమంగై' అని పిలుస్తారు. 'వీరమంగై' అంటే "వీర వనిత" అని అర్థం. ఆమె తమిళనాడులోని రామనాథపురం రామనాడ్ రాజ్యానికి యువరాణి. 1730లో ఆమె రాజా చెల్లముత్తు విజయరఘునాథ సేతుపతి మరియు రాణి సకంధిముతల్ దంపతుల ఏకైక కుమార్తె.



యేచన్ చంద్ర శేఖర్
8885050822

రాణి వేలు నాచ్చియార్ యుద్ధ విద్యలు, ఆయుధాల వాడకం, వలరి, సిలంబం (కర్రతో పోరాటం) వంటి యుద్ధ కళలు, గుర్రపు స్వారీ మరియు విలువిద్యలో శిక్షణ పొందింది. బహుభాషాకోవిదురాలైన ఆమెకు ఫ్రెంచ్, ఇంగ్లీష్, ఉర్దూ వంటి భాషలలో ప్రావీణ్యం ఉండేది. పదహారు సంవత్సరాల వయసులో ఆమె వివాహం శివగంగ రాజు ముత్తువడుగనాథపెరియ ఉదయతేవర్ తో జరగగా, వారికి ఒక ఒక కుమార్తె జన్మించింది. ఈ దంపతులిద్దరూ 1750 నుంచి 1772 వరకు అంటే రెండు దశాబ్దాలకు పైగా శివగంగైకి పాలకులుగా ఉన్నారు. 1772లో ఆర్కాట్ నవాబు బ్రిటిష్ వలస పాలకులతో కలిసి శివగంగైపై దండెత్తాడు. ఈ యుద్ధాన్ని "కలైయర్ కోయిల్ యుద్ధం" అని అంటారు. ఈ యుద్ధంలో ఆమె భర్త మరియు శివగంగ రాజైన ముత్తువడుగనాథపెరియ ఉదయతేవర్‌ను ఈస్టిండియా కంపెనీ యొక్క బ్రిటిష్ సైనికులు, ఆర్కాట్ నవాబు కుమారుడు హతమార్చడంతో శివగంగై సంస్థానం ఆంగ్లేయుల చేతికి చిక్కింది. దాడి సమయంలో రాణి వేలు నాచ్చియార్, తన కుమార్తె వెళ్లచ్చితో సహా సమీపంలోని ఆలయంలో దాక్కోవడంతో ప్రాణాలతో బయటపడ్డారు. పెరియవుడయ తేవర్‌కు నమ్మకస్తులైన మరుదు సోదరులు (వెల్లై మరుదు, చిన్న మరుదు), వారిని అక్కడ నుంచి తప్పించి సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లారు. నాచ్చియార్‌కు తన భర్త మృతదేహం కూడా దొరకలేదు. ఈ ఘటనానంతరం ఆమె తన కుమార్తెతో కలిసి ఎనిమిది సంవత్సరాల పాటు దిండిగల్ సమీపంలోని విరుపాచిలో పాలయకారర్ గోపాల నాయక్కర్ రక్షణలో తలదాచుకుంది. ఆ సమయంలో రాణి వేలు నాచ్చియార్ ఎంతో చాకచక్యంగా నవాబు కళ్లుగప్పి తిరిగారని, ఆమెకు కొందరు మహిళా యోధులు సహాయంగా నిలిచారని చరిత్ర చెబుతోంది. ఈ సమయంలో నాచ్చియార్‌కు సహాయం చేసిన ఉడైయాళ్ అనే యువతి నవాబు చేతికి చిక్కడంతో నవాబు సైనికులు ఆమెను ఎన్ని చిత్రహింసలు పెట్టినప్పటికీ ఆమె రాణి నాచ్చియార్ జాడ తెలియచేయకపోవడంతో ఆమె తల నరికించాడు నవాబు. కొన్నాళ్ల పాటు అడవులు, గ్రామాలు పట్టి తిరిగిన వేలు నాచ్చియార్ శివగంగైని ఆంగ్లేయుల నుంచి తిరిగి దక్కించుకోవాలంటే తనకు సైన్యం సహాయం అవసరమని గ్రహించింది. ఆమెకు బాసటగా నిలిచిన మరుదు సోదరులు సైన్యాన్ని సమీకరించినప్పటికీ బ్రిటిష్ వారిని ఎదుర్కోవడానికి అది సరిపోదు అని ఆమె గ్రహించింది. అయితే, మైసూర్ సుల్తాన్ హైదర్ అలీకి ఆంగ్లేయులతోను, ఆర్కాట్ నవాబుతోను ఉన్న విరోధం కారణంగా రాణి వేలు నాచ్చియార్ ఆయన సహాయం తీసుకోవాలని నిర్ణయించుకుంది. అక్కడ ఆమె హైదర్ అలీ సహాయంతో తన భర్తను హతమార్చిన బ్రిటిష్ పాలకులు మరియు ఆర్కాట్ నవాబుపై దాడి చేసేందుకు పథక రచన చేసింది. తనకు వ్యతిరేకంగా బలగాలు ఏకం కావడం




గురించి తెలుసుకున్న నవాబు, వేలు నాచ్చియార్ మరియు మరుదు సోదరులను శివగంగకు తిరిగి వచ్చి, నవాబుకు కప్పం చెల్లించే షరతుపై రాజ్యాన్ని పరిపాలించడానికి అనుమతించాడు. ఈ ఆజ్ఞకు కట్టుబడి, రాణి వేలు నాచ్చియార్ మరుదు సోదరులు మరియు వెల్లాచి నాచియార్‌తో కలిసి శివగంగలోకి ప్రవేశించింది.

బ్రిటిష్ సైన్యంపై విజయం

'ఉడైయాళ్' త్యాగానికి గుర్తుగా నాచ్చియార్ ఆమె పేరు మీద ఒక మహిళా సైన్యాన్ని ఏర్పాటు చేసింది. ఈ సైన్యానికి నాయకత్వం వహించిన 'కుయిలి' అనే యోధురాలు కోట లోపలికి ప్రవేశించేందుకు అద్భుతమైన ప్రణాళిక రచించింది. అదే సమయంలో దసరా పండుగకు మరికొద్ది రోజులే ఉండడంతో, దగ్గర్లో ఉన్న పల్లెల్లోని ఆడవాళ్లందరూ గుడికి వస్తారని తెలుసుకున్న కుయిలి, వాళ్ళతో తాను మరియు ఉడైయాళ్ సైన్యంలోని కొందరు సభ్యులతో కూడిన ఒక చిన్న బృందం ఎవరి కంటా పడకుండా ఆయుధాలతో సహా కోట లోపలికి ప్రవేశిస్తామని ఆ తరువాత, రాణి నాచ్చియార్ లోపలికి చేరుకునేందుకు లోపలి నుండి కోట ద్వారం తెరుస్తామని కుయిలి తన ప్రణాళికను వివరించింది. అది విన్న రాణి నాచ్చియార్ కుయిలిని ప్రశంసించింది. పథకం ప్రకారం విజయదశమి రోజున పరిసర గ్రామాలకు చెందిన మహిళలతో పాటు కుయిలి, ఆమె బృందం కోట లోపలికి వెళ్లి ప్రధాన మందిరానికి చేరుకున్నారు. కుయిలి ఇచ్చిన పిలుపు అందుకున్న ఉడైయాళ్ మహిళా యోధులు బ్రిటిష్ సిపాయిలపై కత్తులతో దాడి చేస్తూ కోట తలుపుల వద్దకు చేరుకున్న వెంటనే కుయిలి ఏమాత్రం ఆలస్యం చేయకుండా అక్కడ ఉన్న కాగడా అందిపుచ్చుకుని తనకు తాను నిప్పంటించుకుని పక్కనే ఉన్న ఆయుధాగారంలోకి చొచ్చుకెళ్లడంతో అక్కడ ఒక్కసారిగా పెద్ద పేలుడు సంభవించడం మరియు నిమిషాల వ్యవధిలోనే కోట ద్వారాలు తెరుచుకోవడం జరిగిపోయాయి. వెంటనే అశ్వారూఢులైన ఇద్దరు ఉడైయాళ్ మహిళా యోధులు రాణి నాచ్చియార్ సైన్యం దాక్కున్న ప్రదేశానికి చేరుకుని కోట ప్రధాన ద్వారాలు తెరిచామని, బ్రిటిషర్ల మందుగుండు సామగ్రి ఉన్న గదులను పేల్చేశామని, దాడి చేయడానికి ఇదే సరైన అదను అని రాణికి తెలిపారు. ఇది విన్న రాణి, నా బిడ్డ 'కుయిలి' ఎక్కడ అని అడిగడంతో ఆ మహిళా యోధులు విషన్న వదనంతో కుయిలి యొక్క ప్రాణత్యాగాన్ని వివరించారు. ఈ వార్తతో నిశ్చేష్టురాలైన రాణి నాచ్చియార్ ను ఉద్దేశించి పక్కనే ఉన్న సయ్యద్ కర్కీ "కుయిలి త్యాగాన్ని వృథా కానివ్వం. దాడికి సరైన సమయమిది, మీ ఆజ్ఞ కోసం ఎదురు చూస్తున్నాం" అని రాణి నాచ్చియార్‌కు కర్తవ్యబోధ చేసాడు. ఈ హటాత్సంఘటన నుండి తేరుకున్న రాణి దాడికి ఆదేశించడంతో ఉడైయాళ్ యోధుల విజృంభణతో కోట లోపల కల్నల్ విలియమ్స్ ఫ్లాటన్ నాయకత్వంలోని బ్రిటిష్ సైన్యం వద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రికి కొరత ఏర్పడడంతో అగస్టు 1781లో వేలు నాచ్చియార్ మరియు హైదర్ అలీల ఉమ్మడి దళాలు కోట లోపలికి ప్రవేశించి దానిని స్వాధీనం చేసుకున్నాయని చరిత్ర చెబుతోంది. ఆ విధంగా, మొదటి స్వాతంత్ర్య సమరానికి 77 సంవత్సరాలకు పూర్వమే రాణి వేలు నాచ్చియార్ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన మొదటి భారతీయ రాణిగా ప్రఖ్యాతిగాంచింది. శివగంగైని తిరిగి సొంతం చేసుకున్నాక, పదేళ్ల పాటు రాణి వేలు నాచ్చియార్ ఆదర్శవంతమైన పాలన కొనసాగించింది. తదనంతరం రాజ్యాధికార బాధ్యతలను తన కుమార్తె వెళ్ళచ్చికి అప్పగించింది. డిసెంబర్ 25, 1796న ఆమె శివగంగై సంస్థానంలో సహజ మరణం పొందినట్లు భావించబడుతుంది.

(వ్యాసకర్త ది భారత్ స్కౌట్స్ & గైడ్స్, తెలంగాణ మాజీ రాష్ట్ర కార్యదర్శి)

హైదరాబాద్ పుస్తకాల ప్రదర్శన వెలుగులై ప్రసరించాలి



మేరుగు రాజయ్య
9441440791

అందరికీ అందుబాటులో ఉంటుంది పుస్తకం. పుస్తకం అంటే అందరికీ ఇష్టం. పుస్తకాలు చదివితే మెదడులో న్యూరాన్లు వృద్ధి పొంది, సామర్థ్యం, జ్ఞాపకశక్తి, నిర్ణయాత్మక శక్తి, చురుకుదనం పెంపొంది ప్రశాంతత కలుగుతుందని సైన్స్ చెపుతుంది. పుస్తకం హస్త భూషణం. ఇప్పుడు ప్రైవేటు పాఠశాలలు వచ్చి పుస్తకాలను, చదువును ఖరీదు చేసినవి. ప్రభుత్వ పాఠశాలలు వర్ధిల్లినప్పుడు మడిసిన అర చేతిలో పుస్తకాలు పట్టుకుని లేదా భుజం మీద పెట్టుకుని మాట్లాడుకుంటూ నడకతో బడికి పోయేవారు. చదువుతున్న క్లాస్ పాసై పైతరగతిలో జాయిన్ అయిన తరువాత పాత పుస్తకాలను జూనియర్స్ కు అమ్మి, సీనియర్స్ నుండి సగం లేదా ముప్పావు రేటుకు కొనుక్కొని తల్లిదండ్రులకు ఆర్థిక భారం పడకుండా పుస్తకాలను మంచిగా కాపాడుకునేది. పుస్తకాలు పట్టుకుని పోయి మంచ మీద కూర్చొని చదువుతూ, జొన్న కంకులను పిట్టలు తినకుండా కావాలి కాసేది. సామాజిక వృత్తుల కుటుంబాల విద్యార్థులు బడి సెలవుల రోజులలో వ్యవసాయ కూలి పనులకు పోయి పుస్తకాలు, కాపీలు కొనుక్కునేది. పాత న్యూస్ పేపర్స్ తో పుట్టలు వేసేది.

భాషకు భౌతిక రూపమే లిపి

భాష (నుడి)ఆలోచనలను పంచుకోవడానికి అలాగే విజ్ఞానానికి, వివేకానికి, అభివృద్ధికి, భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా ఉపయోగపడడానికి అక్షరాలను పొందుపరచి పుస్తకాలను వెల్లడించడం జరుగుతుంది. పుస్తకాల భౌతికతకు మూలం కాగితం. కాగితాన్ని మొదటగా లీయాంగ్ లో చైనా కోర్టు అధికారి త్సాయ్లున్ మల్బరీ బెరడు, జనపనార, గడ్డలను నీటితో కలిపి గుజ్జుగా చేసిన ద్రవాన్ని బయటకు తీసి సన్నని చాపలో ఎండలో ఆరబెట్టడానికి వేలాడదీశాడు. దాని తరువాత 1900 సంవత్సరాల క్రితం డ్రాయింగ్ లను, రచనలను రికార్డు చేయడానికి చైనాలో కాగితాన్ని ఉత్పత్తి చేశారు. 8వ శతాబ్దంలో సాంకేతికతతో తయారు చేసిన కాగితం ఆసియాకు, ఈజిప్టు, మొరాకో ద్వారా యూరప్ కు వ్యాపించింది. అందుకే చైనా దేశాన్ని పేపర్ ఇన్వెంటర్ గా కూడా పిలుస్తారు. భారత్లో తాటి ఆకుల మాన్యుస్క్రిప్ట్ లలో, బిర్చ్ బెరడు లలో అక్షరాలను పొందుపరిచారు. 1467లో కాశ్మీర్ లో మొదటి పేపర్ పరిశ్రమను స్థాపించారు. మొదటి మెకనైజ్డ్ పేపర్ మిల్లు 1812లో పశ్చిమ బెంగాల్

> ప్రపంచంలో మొదటగా బుక్ ఫెయిర్/ పుస్తకాల ప్రదర్శన 1462లో జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్ లోను, లీఫ్ జిగ్ లోను జరిగిన మూలాలు ఉన్నవి. భారత్ లో 1918న కోల్ కత్తాలోని కాలేజీ స్ట్రీట్లో పుస్తకాల ప్రదర్శన జరిగింది. న్యూఢిల్లీలో 1972న నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'వరల్డ్ బుక్ ఫెయిర్' జరిగింది. మరల కోల్ కత్తాలో 1976 నుండి 'ఆధునిక బుక్ ఫెయిర్ కొనసాగుతుంది. యునెస్కో 1995 ఏప్రిల్ 23 ను 'పుస్తక దినోత్సవం'గా ప్రకటించింది. హైదరాబాద్లో 1985 న అశోక్ నగర్ లోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో బుక్ ఫెయిర్ ప్రారంభమైంది. తరువాత నిజాం కాలేజీ గ్రౌండ్స్, పబ్లిక్ గార్డెన్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కేశవరావు మెమోరియల్ హైస్కూల్ గ్రౌండ్స్, గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో జరుగుచున్నవి.

లోని "సోరంపూర్"లో స్థాపించారు. 12వ, శతాబ్దంలో కాశ్మీర్ చరిత్రకారుడు 'కల్హణచే'సంస్కృతంలో రాసిన 'రాజతరంగిణి'మొదటి పుస్తకంగా నిలిచింది. ఇక పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పొందడానికి అక్షరాస్యతను సాధించాలి. పుస్తకాల పఠనాన్ని కూడా కొనసాగించాలి. ఎవ్వరూ ఇవ్వలేని జ్ఞానాన్ని, మానసిక ఆరోగ్యాన్ని, ప్రశాంతతను, సమాజ సంస్కృతులపై అవగాహనను, ఆత్మ విశ్వాసాన్ని, భావవ్యక్తీకరణకు, సంభాషణ నైపుణ్యానికి, మేధో వికాసానికి పుస్తకం తోడ్పడుతుంది. పుస్తకాలను అందుకే ప్రజాకవి వేమన "చదువు చదువకున్న సౌఖ్యంబు నుండదు, చదువు చదివెనేని సరసుడగును, చదువు మర్మమెరిగి చదివిన చదువురా విశ్వదాభిరామ వినుర వేమ'! మరో కవి 'చదువురాని జనులు మెచ్చరు సుమ్ము,చదువు నేర్చువాని జనులు మెచ్చు,దేశకాల గతులు తెలియగా వచ్చును, తెలియు మంచి చెడ్డ తెలుగుబిడ్డనన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో,కాని మంచి పుస్తకం కొనుక్కో"అంటూ హితవుపలికారు.

జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్ లో మొదటి బుక్‌ఫేయిర్

ప్రపంచంలో మొదటగా బుక్ ఫెయిర్/ పుస్తకాల ప్రదర్శన 1462లో జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్ లోను, లీఫ్ జిగ్ లోను జరిగిన మూలాలు ఉన్నవి. భారత్ లో 1918న కోల్ కత్తాలోని కాలేజీ స్ట్రీట్లో పుస్తకాల ప్రదర్శన జరిగింది. న్యూఢిల్లీలో 1972న నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "వరల్డ్ బుక్ ఫెయిర్" జరిగింది. మరల కోల్ కత్తాలో 1976 నుండి "ఆధునిక బుక్ ఫెయిర్ కొనసాగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా పుస్తకాలు మరియు పఠనాన్ని జరుపుకునేందుకు యునెస్కో 1995 ఏప్రిల్ 23 ను "పుస్తక దినోత్సవం"గా ప్రకటించింది. హైదరాబాద్లో 1985 న అశోక్ నగర్ లోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో బుక్ ఫెయిర్ ప్రారంభమైంది. ఆ తరువాత జరిగిన బుక్ ఫెయిర్స్ నిజాం కాలేజీ గ్రౌండ్స్, పబ్లిక్ గార్డెన్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కేశవరావు మెమోరియల్ హైస్కూల్ గ్రౌండ్స్ గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ కళాభారతి(ఎన్టీఆర్ స్టేడియం)లో జరుగుచున్నవి.2025 డిసెంబర్ 19న తెలంగాణ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు "38వ, హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను ప్రారంభించారు. బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకుబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు, ఎమ్మెల్సీ ప్రొ ఎం.కోదండరాం, ప్రముఖ సంపాదకులు కె.రామచంద్రమూర్తి, గ్రంథాలయ చైర్మన్ డా.రియాజ్, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నర్సింహారెడ్డి, సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలచారి ఇంకా కవులు రచయితలు,పుస్తక పాఠకులు పాల్గొన్నారు.365 స్టాళ్లు పాల్గొన్నవి.అందులో 13 రాష్ట్రాలకు చెందిన స్టాళ్లు కూడా పుస్తకాల ప్రదర్శనలు చేశారు.సాహిత్య, అభ్యుదయ,సామాజిక, చారిత్రక,పాఠ్య పుస్తకాలు, కార్మిక, ఉద్యోగ,వినియోగ, సమాచార, మానవహక్కులు, సైన్స్, మ్యాథ్స్, విజ్ఞానం, ఉద్యోగ, ఉపాధి, పోటీ పరీక్షల పుస్తకాలు, వ్యవసాయ, ఆహార, ఆరోగ్య సంబంధమైన రచన పుస్తకాలను ఎక్కువగా సందర్శకులు పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా "తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాడమీ" ప్రచురణల విస్తరణ పెరగాలి. అందుకు ప్రభుత్వం కూడా చొరవ చూపాలి. స్వరాష్ట్రం తెలంగాణ ఏర్పడి 12 ఏండ్లు కావస్తుంది. ఇప్పటి వరకు ""తెలంగాణ రాష్ట్ర అధికార భాషా చట్టం" రూపొందించబడలేదు. విద్యార్థుల, ఉపాధ్యాయుల, పరిశోధకుల తెలుగు జర్నల్స్ తో పాటుగా కార్మిక, కర్షక, రైతు కూలీల సంక్షేమ, చట్ట, జీవోల సంబంధమైన ప్రచురణలను అందుబాటులోకి తేవాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాకు 10 లక్షల రూపాయల చొప్పున పుస్తక ప్రదర్శనకు, గ్రామాల్లో గ్రంథాలయాల పరిపుష్టికి కోటి రూపాయలు కేటాయిస్తున్నట్లుగా ప్రకటించడాన్ని హర్షించాలి. హైదరాబాద్ పుస్తకాల ప్రదర్శనను చూస్తే విశ్వాసం కంటే నిజమన్న, భౌతికమన్న సత్యం బోధపడింది. నా సహా రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు అళావందార్ వేణు మాధవ్ తో కలిసి సహజ కవి అందెశ్రీ ప్రాంగణంలో వేడుకైన "హైదరాబాద్ పుస్తకాల ప్రదర్శనను "చూసిన పిదప మాకైతే తెలంగాణలో వెలుగులను ప్రసరింప చేస్తుందనే భవిష్యత్తు కనిపించింది.





(వ్యాసకర్త సింగరేణి విశ్రాంత ఉద్యోగి)

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షకులు మా చిరునామాకు పోస్టు ద్వారా గానీ, కొరియర్ ద్వారా గానీ రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula@gmail.com
90102 23917

ADRESS
Editor,
Prathipaksham,
Telugu Daily
8-1-284/OU/521/7/9,
OU Colony,
Shaikpet,
Hyderabad,
Telangana
500008




మేడారం జాతరకు పోయి రావాలే..

- సమ్మక్క, సారక్కలకు ఎత్తు బంగారం ఇయ్యాలే
- రూ. 251 కోట్లతో మేడారం అభివృద్ధికి శ్రీకారం
- జనవరి 28 నుంచి 31 వరకు జాతర
- భక్తులు మురిసేలా జాతర ఏర్పాట్లు!
- వేములవాడలో భక్తుల రద్దీ

వడ్లకొండ సదానందం

ప్రతిపక్షం బ్యూరో, ఉత్తర తెలంగాణ, డిసెంబర్ 24: మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో వైభ వంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపక్రమించింది వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే ఈ మహా జాతరకు తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా..ఈసారి ఎప్పుడు కల్పించే తాత్కాలిక సౌకర్యంతో పాటు.శాశ్వత నిర్మాణాలపై సర్కార్ దృష్టి సారించింది, ఎన్నడూ లేని విధంగా రూ. 251 కోట్లతో మేడారం అభివృద్ధికి శ్రీకారం చుట్టింది, వనదేవతల గద్దెల విస్తీర్ణణ ప్రత్యేక ఆకర్షణంగా నిలవనుంది ఈ పనులకే 101 కోట్లు ఖర్చు చేస్తుంది తెలంగాణ సర్కార్. ఈ నేపథ్యంలోనే ములుగు జిల్లా మేడారంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, మంగళవారం సాయంత్రం పర్యటించారు. తొలుత వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను



వారు దర్శించుకున్నారు. అనంతరం మేడారం మహాజాతర ఏర్పాట్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు పలు సూచనలు చేశారు. జనవరి 28 నుంచి 31 వరకు మేడారం జాతర జరగనుంది.

వేములవాడలో భక్తుల రద్దీ

సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల జాతర షురూ కావడంతో వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర ఆలయం, శ్రీ బద్ది పోచమ్మ ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. జాతర సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవార్లను, స్వామివారిని దర్శించుకు న్నారు. భీమేశ్వర ఆలయం లో కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో ఎల్. రమా దేవి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. మరో నెల రోజుల్లో మేడారం మహా జాతర ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో భక్తులు గత నెలరోజులుగా వేల సంఖ్య లో మేడారం చేరుకొని సమ్మక్క, సారలమ్మలను దర్శించుకుంటున్నారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలు భక్తులతో కోలా హలంగా మారిపోయాయి. అయితే భక్తులకు మేడారం ఆలయ సిబ్బంది బిగ్ అలర్ట్ జారీ చేశారు. ములుగు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మేడారంలో బుధవారం సమ్మక్క సారలమ్మల దర్శనాలను నిలిపివేస్తున్నట్లు పూజా రుల సంఘం ప్రకటించింది. ఆలయ గద్దెల వద్ద జరుగుతున్న కొన్ని ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అభివృద్ధి పనుల నేపథ్యం లో ఈ నిర్ణయం తీసుకున్న ట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు వెల్లడించారు.



రాజకీయ నినాదంగానే 'పాలమూరు–రంగారెడ్డి'

- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డి

ప్రతిపక్షం, చేవెళ్ల, డిసెంబర్ 24: బీఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ నినాదంలో నీళ్లు, నిధులు, నియమకాలు అందులో 'నీళ్లు' మొదటి అంశమని, కానీ పదేళ్ల బీఆర్ఎస్ పాలన అనంతరం వెనక్కి తిరిగి చూస్తే దక్షిణ తెలంగాణకు గుండెకాయ వంటి 'పాలమూరు-రంగారెడ్డి' ఎత్తిపోతల పథకం కేవలం ఒక రాజకీయ నినాదంగానే ఉండి పోయిందే తప్ప ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లా ప్రజలకు పెద్దగా ఒనగూరింది ఏమి లేదని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం షాద్‌నగర్ నియోజకవర్గ జాగృతి ఇంచార్జ్ చీమల రమేశ్, జాగృతి సీనియర్ నియోజకవర్గ నాయకులు చలసాని విష్ణుమూర్తి, నాగని ప్రకాశ్ తో కలసి నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును మూడేళ్లలోనే పూర్తి చేశామని చెప్పుకొనే బీఆర్ఎస్, పాలమూరు ప్రాజెక్టును మాత్రం పదేళ్లపాటు పాతరేసిందని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై అవలంబిస్తున్న విధానం వల్ల 90 టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు తగ్గించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రల వల్ల జిల్లాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని బీఆర్ఎస్‌నేతలు మొసలి కన్నీరు కారుస్తు రాజకీయ ఉనికికోసం మభ్యపెడుతున్నరని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీతో ఉన్న స్నేహాన్ని కేవలం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారే తప్ప, తెలంగాణ ప్రాజెక్ట్ కు అనుమతుల కోసం ఒత్తిడి చేయలేదని అన్నారు. కేంద్రం పాలమూరు డీపీఆర్ ను వెనక్కి పంపిందంటే దానికి కారణం బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల బాధ్యతారాహిత్యమని వారు మండిపడ్డారు.



సజ్జాపూర్ నిందితుల పై చర్యలు తీసుకోండి

- ఎస్పీ, కలెక్టర్ లతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ప్రత్యేక సమావేశం

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 24 : సజ్జాపూర్ లో దళితుల ఇళ్ళు కూల్చివేసిన సర్పంచ్ తదితర నిందితుల పై చర్యలు తీసుకొవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య జిల్లా కలెక్టర్, ఎస్పీ లను ఆదేశించారు. సజ్జాపూర్ బాధితుల పరామర్శ అనంతరం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని ఇన్ చార్జి కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పి పంజ్ ల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దాడికి సహకరించిన ఎస్.ఐ పై చర్యలు తీసుకోవాలని ,గ్రామంలో శాంతి భద్రత లు నెలకొనె వరకూ పికెటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సెక్షన్ లను యాడ్ చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆదేశించారు. పంచాయతి కార్యదర్శి ని సస్పెండ్ చేసి,బాధితులకు నష్టపరిహారం అందించాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకరగ, జిల్లా పరిషత్ సిఇఓ,కొహిర్ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ సొంత నిధులతో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు

ప్రతిపక్షం, మొయినాబాద్, డిసెంబర్ 24: మండల పరిధిలోని బాకారం గ్రామంలో గ్రామ 5వ వార్డు సభ్యులు రాయనోళ్ల ఉపేందర్ యాదవ్ సొంత నిధులతో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.... గత రెండు సంవత్సరాల నుంచి గ్రామాల్లో సర్పంచులు లేక సమస్యలు పెరిగిపోయాయి అని వాటిని ఒక్కొక్కటిగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వారానికి ఒకటి సేవా కార్యక్రమం చేపడుతూ గ్రామని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. అనంతరం గ్రామ వీధుల్లో స్పీడ్ బ్రేకర్లు వేయించడం మంచి శుభ పరిణామమన్నారు. ఉపేందర్ యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వాడి సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, నాయకులు ఎల్లని శ్రీకాంత్ గౌడ్, కొత్తపల్లి కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, శివ, సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.



28న కఫిసో సర్వసభ్యసమావేశం

ప్రతిపక్షంబ్యూరో, కరీంనగర్, డిసెంబర్24: కరీంనగర్ ఫిలిమ్ సొసైటీ సర్వసభ్య సమావేశం డిసెంబరు 28న ఆదివారం జరుగుతుందని సొసైటీ అధ్యక్షులు డా. పొన్నం రవిచంద్ర తెలిపారు. ఉదయం 10 గంటలకు ఫిల్మ్ భవన్ లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో 2025 సంవత్సరం కార్యదర్శి వార్షిక నివేదిక తోపాటు, కోశాధికారి సమర్పించే ఆర్థికలావాదేవీల నివేదికను ఆమోదించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 2026 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. గౌరవ సభ్యులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.



చెరువులో చేప పిల్లలు వదిలిన నిర్మల జగ్గారెడ్డి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 24 : సంగారెడ్డి పట్టణం లోని మహబూబ్ సాగర్ చెరువు లో చేప పిల్లలను వదిలిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణం లోని మహబూబ్ సాగర్ చెరువు లో బుధవారం టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ చేప పిలల్లను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య కారుల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా లెక్కలేని విధంగా కాకుండా, నాణ్యమైన చేప విత్తనాలను అందిస్తుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మత్స్య, పాడి పరిశ్రమల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వం లో భవిష్యత్ లో మత్స్యకారుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖా అధికారులు, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్ మత్స్య సహకార సొసైటీ అధ్యక్షుడు నగేష్ , చిదంబర సాయి, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




సజ్జాపూర్ ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ

- ఈనెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి
- కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- సామాజిక సమానత్వం కోసం కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 24 : కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఎస్సీ కుటుంబంపై దాడి ఘటనపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు బుధవారం గ్రామాన్ని సందర్శించి సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు. సజ్జాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాములు ఇంటి షెడ్డు కూల్చివేసిన ఘటనపై బాధిత కుటుంబాన్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనను పూర్తిగా అగ్రవర్ణాల దాడిగానే భావిస్తున్నామని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై ఇప్పటికే ఆరుగురిపై కేసులు నమోదు అయ్యాయని పోలీసు అధికారులు తమకు తెలిపారని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, చట్టప్రకారం తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలో శాంతి భద్రతలు కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ ఘటనను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, సామాజిక సమానత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు.గ్రామాలలో నివసించే ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి, శాంతియుత వాతావరణం లో జీవించాలని కమిషన్ చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఈనెల 30వ తేదీన సజ్జాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డేను అధికారికంగా నిర్వహించాలని జిల్లాయంత్రాంగాన్ని ఆదేశించారు. సివిల్ హక్కుల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సమానత్వం, న్యాయ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెరగాలని తెలిపారు. అంతకుముందు కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు, కోహిర్ మండల కేంద్రంలోని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలుర, బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేదీ వివరంగా ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. చదువుపై దృష్టి సారించి, పదో తరగతిలో జిల్లాకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని అధికారులకు సూచించారు. అనంతరం కోహిర్ మండలంలోని శ్రీ సిద్ధి వినాయక ఆలయాన్ని కమిషన్ చైర్మన్, సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబుకు అధికారిక లాంఛనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం, న్యాయం, సామరస్యాన్ని కాపాడటమే ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కమిషన్ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ,ఇంచార్జ్ డిపిఓ జానకిరెడ్డి,సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, షెడ్యూల్ కులాల సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


రోడ్లకు 43 కోట్ల 93 లక్షల నిధులు మంజూరు

- మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతల వెల్లువ

ప్రతిపక్షం, భూపాలపల్లి ప్రతినిధి, డిసెంబర్24: మంథని నియోజకవర్గంలోని 14 తారు రోడ్ల నిర్మాణానికి 12 సిఆర్ఆర్, డీఎంఎఫ్టీ గ్రాంట్ల క్రింద 43 కోట్ల 93 లక్షల నిధులను పరిశ్రమల శాఖ మంత్రిదుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. మహాముత్తారం మండలంలోని నర్సింగాపూర్ నుండి పాత రేగుల గూడెం వరకు 2.30 కోట్లుతో తారు రోడ్డు, డబ్ల్యుడిరోడ్ కాటారం నుండి సబ్ స్టేషన్ పల్లి వయా దుబ్బగూడెం వరకు 3 కోట్లు, మంథని మండలంలోని నాగారం రోడ్ నుండి కన్నాల వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు 2.50 కోట్లు, మల్హర్ రావు మండలం వల్లెంకుంట నుండి మానేరు వరకు 1.80 కోట్లు. పిడబ్ల్యుడి రోడ్డు గుమ్నూర్ నుండి కాకర్లపల్లి వయా దొంతులపల్లి వరకు 3.75 కోట్లు, మహాదేవపూర్ నుండి గోదావరి వయా ఫకీర్ వాడ రోడ్డుకు 3 కోట్లు,హరిపురం నుండి పోతారం వయా ట్యాంక్ బండ్ 2 కోట్లు, చిన్నఓదెల నుండి మానేరు వరకు 1 కోటి, రోడ్డును అభివృద్ధి పరుచుటకు పెంచికల్ పేట్ నుండి ఎఫ్సీఐ గేట్ వరకు 9.90 కోట్లు, పిడబ్ల్యుడి రోడ్ నుండి విలోచవరం వయా అయ్యగారి చెరువు వరకు



3.62 కోట్లు, కన్నాల నుండి మల్లేపల్లి వరకు 1.82 కోట్లు, రోడ్ నుండి గోదావరి వయా పలిమెల 3.24 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు సుబ్బయ్యపల్లి నుండి ఆర్ అండ్ బి రోడ్డు ప్రతాపగిరి వరకు 3.50 కోట్లు, బీటీ రోడ్డు బెగ్లూర్ నుండి గోదావరి వయా హనుమాన్ దేవాలయం వరకు 2.50 కోట్లు, మంజూరైన 14 బిటీ రోడ్లకు సంబంధించిన గ్రామాలలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



మెరుగైన సేవలు వేగంగా అందించేందుకు ప్రభుత్వ శాఖలు ఇండికేటర్లను సిద్ధం చేసుకోవాలి.20 లక్షల ఉద్యోగాల కల్పనే మొదటి ప్రాధాన్యంగా పని చేయాలి. 10 సూత్రాల అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. కీలక మిషన్‌గా నీటి భద్రత అంశంపై దృష్టి పెట్టాలి. కరవు అన్న మాట లేకుండా వరద నీటి నిర్వహణ జరగాలి.

- అధికారులతో సమీక్షలో ఏపీ సీఎం చంద్రబాబు

ప్రాంతీయం

చర్చిలలో ఫీస్ట్‌సెలబ్రేషన్స్‌కు రూ.34 లక్షలు

- జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రతిపక్షం, మెదక్ టౌన్, డిసెంబర్ 24: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మెదక్ జిల్లాలోని ఆయా చర్చిలలో ఫీస్ట్ సెలబ్రేషన్స్ నిర్వహించుకోవడానికి రూ.34 లక్షలు మంజూరు చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండగను పురస్కరించుకొని మెదక్ జిల్లాలోని మెదక్ ,నర్సాపూర్ నియోజకవర్గాల్లోని చర్చిలకు సెలబ్రేషన్ నిర్వహించుకోవడానికి ఒక్కో నియోజకవర్గానికి రూ.2 లక్షల చొప్పున రెండు నియోజకవర్గాలకు కలిపి రూ.4 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.అలాగే మెదక్ , నర్సాపూర్ నియోజకవర్గాల్లోని వంద చర్చిలకు ఒక్కో చర్చికి రూ.30 వేల చొప్పున రూ. 30 లక్షలు మంజూరు చేసినట్లు ఆ నిధులను ఆయా చర్చిలకు అందచేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందచేసిన నిధులతో చర్చిలలో ఫీస్ట్ సెలబ్రేషన్స్‌నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.



మెదక్ చర్చ్ వద్ద క్రిస్మస్ పటిష్ఠ బందోబస్తు

- ఏర్పాట్లను పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 25 : మెదక్ పట్టణంలోని ప్రసిద్ధ మెదక్ చర్చ్ వద్ద క్రిస్మస్ పండుగ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ బందోబస్తు ఏర్పాట్లను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ బుధవారం స్వయంగా పరిశీలించారు. చర్చ్ పరిసర ప్రాంతాలు, ప్రధాన ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు, రహదారులపై అమలు చేస్తున్న భద్రతా చర్యలను సమీక్షించి, విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఏ ఎస్పీ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, మహిళలు, వృద్ధులు, చిన్నారుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసి, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. క్రిస్మస్ వేడుకలు శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, శాంతి వాతావరణంలో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ కోరారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, ఏఆర్ డియస్పి రంగా నాయక్, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ఐ శైలందర్, ఎస్సై లు సిబ్బంది ఉన్నారు.



గణపతి విగ్ర హానికి కిలోన్నర వెండి కిరీటం

- అందజేసిన కత్తి కార్తీక గౌడ్

ప్రతిపక్షం, దుబ్బాక, డిసెంబర్ 24: దుబ్బాక పట్టణంలోని బాలాజీ ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయ మూలవిరాట్ విశ్వక్ సేన (గణపతి) విగ్రహానికి 1 కేజీ 500 గ్రాముల వెండి కిరీటాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి వద్ద ప్రత్యేక పూజలు చేసి, విశ్వక్ సేన విగ్రహానికి వెండి కిరీటాన్ని అలంకరించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణపతి దేవుడికి వెండి కిరీటాన్ని తన స్వంత డబ్బులతోతయారు చేయించి అందజేయం పట్ల వారు కత్తి కార్తీక గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆ భగవంతున్ని కొరుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వడ్లకొండ శ్రీధర్ , ప్రధాన కార్యదర్శి చింతా రాజు ,ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ చార్యులు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అల్లి శేఖర్ రెడ్డి

ప్రతిపక్షం,దౌల్తాబాద్, డిసెంబర్ 24: దౌల్తాబాద్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా అల్లి శేఖర్ రెడ్డిని ఎన్నుకున్నారు. బుధవారం 16 మంది సర్పంచ్లతో సమావేశం ఏర్పాటు చేసి శేఖర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పోతరాజు ప్రకాష్, వీరం స్వాతి స్వామి, కార్యదర్శిగా గజ్వేల్ దుర్గేష్, సంయుక్త కార్యదర్శిగా షేక్ అలీ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రహీముద్దీన్, మండల యువజన అధ్యక్షుడు నర్ర రాజేందర్, నాయకులు మోహన్ రావు, స్టీవెన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రాజి రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆకునూర్ యువకుడికి అరుదైన గౌరవం

- MARCOS కమాండోగా ఎంపిక



ప్రతిపక్షం, చేర్యాల, డిసెంబర్ 24: సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం, అకునూర్ గ్రామానికి చెందిన జక్కు చందు గత మూడు సంవత్సరాలుగా ముంబైలో భారత నౌకాదళంలో విధులు నిర్వహిస్తూ, తన అంకితభావం, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ, భారత నౌకాదళానికి చెందిన అత్యంత ప్రతిష్ఠాత్మక విభాగం మెరైన్ కమాండో ఫోర్స్ (MARCOS) లో కమాండోగా ఎంపికై గ్రామానికే గర్వకారణంగా నిలిచారు.దేశంలోనే అత్యంత కఠినమైనదిగా పేరొందిన గోవాలోని INS మాండోవి వద్ద 8 నెలల తీవ్ర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ఈ ఘనత సాధించారు. ఈ శిక్షణలో కొద్దిమంది మాత్రమే విజయం సాధించగలుగుతారు. భారత దేశంలోనే (800) పోస్టులు .ఈ సందర్భంగా గ్రామస్తులు, యువత జక్కు చందును అభినందిస్తూ ఇది నిజంగా గర్వించదగిన క్షణమని కొనియాడుతున్నారు.ఈ విజయం ఆకునూర్ గ్రామానికి, సిద్దిపేట జిల్లాకు ప్రత్యేక గర్వకారణం అని స్థానికులు అభినందిస్తున్నారు.

ఆరోగ్య కేంద్రాలు, గురుకులాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- నాణ్యత, శుభ్రతలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ హైమావతి



ప్రతిపక్షం, గజ్వేల్, డిసెంబర్ 24 : జిల్లాలోని ప్రభుత్వ సంస్థల పనితీరు, శుభ్రత, సేవల నాణ్యతను మెరుగుపర్చే దిశగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జగదేవ్‌పూర్ మండలంలోని తీగుల్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న మేజర్, మైనర్ రిపేర్లను పరిశీలించారు. వాటర్ కనెక్షన్లు, టాయిలెట్లలో ట్యాప్ లీకేజీలను వెంటనే సరిచేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో రిపేర్లు పూర్తి చేయాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. పిహెచ్‌సీ పరిసరాలు, లోపల ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపీ రిజిస్టర్‌ను వెరిఫై చేసి, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రాంగణం బయట చెత్త, పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పక్కన గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను సందర్శించారు. వంటగదిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం వంట చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఇష్టానుసారం వంట చేస్తే సహించేది లేదని వంట సిబ్బందిని హెచ్చరించారు. గురుకుల ప్రాంగణం, తరగతి గదులు, వరండాల్లో చెత్త పేరుకుపోవడంపై పారిశుద్ధ్య సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, శుభ్రత లేకపోతే విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. పని తీరును మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తరగతుల్లో విద్యార్థులతో మాట్లాడి క్రమశిక్షణ, మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, రోజూ వ్యాయామం చేయాలని, లక్ష్యంతో చదవాలని సూచించారు. కామన్ డైట్ మెనూ పాటించకపోవడం, శుభ్రత లోపాల కారణంగా ప్రిన్సిపల్ మరియు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం ప్రజ్ఞాపూర్‌లోని తెలంగాణ అల్పసంక్యకుల బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను కూడా కలెక్టర్ సందర్శించారు. వాష్ బేసిన్ నుంచి నీరు వరండాలో చేరకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. అల్పాహారాన్ని తనిఖీ చేసి, కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, ఆహారం రుచికరంగా వండాలని వంట సిబ్బందికి సూచించారు. తరగతి గదులు, డార్మిటరీలు, వరండాలు పూర్తిగా శుభ్రంగా ఉంచాలని ఆదేశిస్తూ, విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని ప్రిన్సిపల్ మరియు సిబ్బందికి సూచించారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 24: బీఆర్ఎస్ పార్టీకి చెందిన చిన్న కోడూరు మండలం విఠలాపూర్ గ్రామ సర్పంచ్ దాసరి నాగమణి ఎల్లం ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని,ప్రజల నమ్మకంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుండటానికి ఇది మరో నిదర్శనమని, రానున్న రోజుల్లో మరింత మంది సర్పంచులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనిపూజల హరికృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,పూజల గోపిక్రిష్ణ, చిన్న కోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్,కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,మేరుగు రాజు,చెంది శ్రీనివాస్ ముదిరాజ్,ఏరాబోలు రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 24: మార్చి నెలలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని, సిద్దిపేట నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆయన పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక ఉత్తరం రాసి పలు కీలక సూచనలు చేశారు. ఈ ప్రపంచంలో హాని కలిగించని ఏకైక వ్యసనం చదువేనని, ఎంత చదివితే అంత సత్ఫలితం ఇచ్చే ఔషధం కూడా చదువేనని ఆయన పేర్కొన్నారు.పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులను టీవీలు, సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని, ఇంటి పనులు, వ్యవసాయ పనులకు పంపవద్దని, విందులు, వినోదాలు, ఫంక్షన్లు, సినిమాలకు వెళ్లనివ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. గత నాలుగేళ్లుగా సిద్దిపేట నియోజకవర్గంలో పదో తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని తెలిపారు. గత ఏడాది బాసర ట్రిపుల్ ఐటీలో 169 మంది సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థులు సీట్లు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు, అల్పాహారం, డిజిటల్ క్లాసులు, మోడల్ టాయిలెట్లు, డిజిటల్ కంటెంట్ పుస్తకాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. జిల్లా విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్షలు నిర్వహిస్తూ విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రజాప్రతినిధిగా, కుటుంబ సభ్యుడిగా తన వంతు ప్రయత్నం చేస్తున్నానని, తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుతో పాటు చేతిరాతపై శ్రద్ధ పెట్టాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. సిద్దిపేట నియోజకవర్గం పదో తరగతి ఫలితాల్లో కూడా ఆదర్శంగా నిలవాలనేదే తన ఆకాంక్ష అని తెలిపారు.



భద్రాచల ముక్కోటి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

ప్రతిపక్షం, దుబ్బాక, డిసెంబర్ 24: భద్రాచల దేవస్థానంలో ఈనెల 30న కన్నుల పండుగగా జరిగే ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వానం పత్రికలు బుధవారం శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆధ్వర్యంలో దుబ్బాక బాలాజీ దేవాలయంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వడ్లకొండ శ్రీధర్,చింతా రాజు, అర్చకులు లక్ష్మీ నర్సింహా చార్యులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధిలో కలసి కట్టుగా పని చేస్తాం

- నంగునూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా సంతోష్ రెడ్డి ఏకగ్రీవం ఎన్నిక

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 24: గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చేసుకొని ఆదర్శంగా నిలిచామని నూతనంగా ఎన్నికైన నంగునూర్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రేకులపల్లి సంతోష్ రెడ్డి కార్యవర్గం అన్నారు. నంగునూర్ మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగ సంతోష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు అందరూ ఏకగ్రీవంగా ఏనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో హరీష్ రావు ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి పథం లో నడిపించారని.. పరిశుభ్రత, పచ్చదనం లో స్వచతలో గ్రామాలు ఆదర్శం గా నిలుపుకున్నమని, నేడు గ్రామాలు ఆధ్వనంగా తయారు అయ్యాయని రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం లో అపరిశుభ్రంగా మారాయని, పారిశుధ్య నిర్వహణ లోపించిందని పేర్కొన్నారు. మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో ఐక్యత తో కలసి కట్టుగా పని చేసి గ్రామాల అభివృద్ధి చేసుకుంటామన్నరు.ఈ సందర్బంగా నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అధ్యక్షులు గా రేకుపల్లి సంతోష్ రెడ్డి (వెంకటాపూర్ సర్పంచ్) ఉపాధ్యక్షులు గా ఓజెలు (సర్పంచ్ పాలమాకుల), ప్రధాన కార్యదర్శి గా సాయిలు (సర్పంచ్ ఘనపూర్), జాయింట్ సెక్రెటరీ గా శనిగరం స్వాతి బాబు (సర్పంచ్ నర్మెట) , కోశాధికారి గా ఇంగు నరేష్ (సర్పంచ్ గట్ల మల్యాల) లు ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా వారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారికి ధన్యవాదములు తెలిపారు.. ఈ కార్యక్రమం లో ఇంచార్జి గుండు భూపేష్ మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి పార్టీ అదేక్షుడు అనగోని లింగం గౌడ్ సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి దువ్వల మల్లయ్య రాగుల సారయ్య ఎడ్ల సోమిరెడ్డి కోలా రమేష్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచ్ ల సమక్షము లో ఎన్నుకున్నారు.

అధికార పార్టీ ప్రలోభాలకు లొంగేది లేదు

- గత ప్రభుత్వ హాయంలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా నడిచేవి
- కాంగ్రెస్ అంటేనే స్కాములు, స్కీములు
- నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ 'వంటేరు'



ప్రతిపక్షం, గజ్వేల్, డిసెంబర్ 24: కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటిపడిందని సంక్షేమం శూన్యమని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుకునూరుపల్లి మండలానికి చెందిన మంగోల్ , బొప్పాయిపల్లి గ్రామాల నూతన టీఆర్ఎస్ సర్పంచులు దమ్మకపల్లి కర్ణాకర్, సంపత్ లతో పాటు నూతనంగా ఎన్నికయిన ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లను వంటేరు ప్రతాప్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో అత్యధిక స్థాయిలో 92 గ్రామాలలో సర్పంచ్ గా గెలిసి ముందంజలో ఉందన్నారు. నియోజకవర్గం లో గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోని అభివృద్ధి, సంక్షేమం జరిగిందని తెలిపారు. అదే నేడు కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కుంటిపడిందని అభివృద్ధి సంక్షేమం శూన్యమని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు గెలిచిన సర్పంచులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని బ్లాక్మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యమాలకు భయపడని పార్టీ బీఆర్ఎస్ అని సర్పంచులు అధైర్య పడకుండా కెసిఆర్ నాయకత్వం గెలిచిన మీ వెంట ఉంటుందని కాంగ్రెస్ ప్రలోభాలకు తలవంచొద్దని సర్పంచులను కోరారు. గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్లకు గుంతలు పడితే పూడ్చలేదని, రైతులకు యూరియాను కూడా సరఫరా చేయని అసమర్ధ ప్రభుత్వం అని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అమలుకాని 420 హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసివేస్తామనడం పేద ప్రజల నడ్డి విర్చడమే అని మండిపడ్డారు ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎంతనో గ్రామాలలో సర్పంచ్ కూడా అంతేనని తెలిపారు. గ్రామాలకు రావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకునే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు, కోలా సద్గుణ రవి, మాజీ సర్పంచ్ సలీం, కోల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి, అహ్మద్, రెడ్డమైన రవి, కనకరాజు, నరసింహారెడ్డి,బాబు,భాను, కర్ణాకర్ గౌడ్ నాగరాజు, సుదర్శన్, బ్రహ్మాచారి, రవి తదితరులు పాల్గొన్నారు.



"పనికిమాలిన శపథాలు చేయడం, పత్తాలేకుండా పారిపోవడం రేవంత్‌కు అలవాటు. తిట్లు, బూతులతో డైవర్షన్ డ్రామాలు, తమాషాలు ప్రతిసారి పనిచేయవు. 2028లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం. మళ్లీ వందేండ్ల దాకా పుట్టగతులు లేకుండా పాతిపెట్టడం తథ్యం. మేము ఆత్మగౌరవం లేని ఢిల్లీ బానిసలం కాదు. రైతన్న హక్కులకు భంగం కలిగితే భగ్గున మండుతాం."

- ఎక్స్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్

ప్రాంతీయం




క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన మెదక్ చర్చ్

- తెల్లవారుజాము నుండి ఆరాధనలు ప్రారంభం
- వారం రోజుల వేడుకలలో 10 లక్షల మంది భక్తులు రాక
- సుమారు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 25: ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండోవ చర్చిగా పేరుగాంచిన మెదక్ సీఎస్ఐ చర్చ్ ఏసుక్రీస్తు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలకు ముస్తాబయింది. ఈ చర్చ్ డిసెంబర్ 25వ తేదీన జరుపుకునే క్రిస్మస్ వేడుకలకు చర్చి నిర్వాహకులు అంగరంగ వైభవంగా తీర్చిదిద్దారు. వేడుకలు 25వ తేదీ నుండి జనవరి 1వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ వేడుకలకు సుమారు 8 నుండి 10 లక్షలమంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి తరలి వస్తారని క్యాథడ్రాల్ ఇన్చార్జి బిషప్ శాంతయ్య తెలిపారు. విద్యుత్ కాంతి దీపాలతో మెదక్ చర్చిని సర్వాంగ సుందరంగా చూపురులకు ఆకర్షణీయంగా లైటింగ్ ను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని బిషప్ తెలిపారు. మెదక్ డయాసిస్ పరిధిలో పాత మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైద్రాబాద్ జిల్లాలు ఉన్నాయి. సీఎస్ఐ ఆధ్వర్యంలో డయాసిస్ పరిధిలోని జిల్లాల్లో ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్‌లు, హాస్టల్‌లు, క్రేష్‌లు, ఓల్డేజీ హోంలు కొనసాగుతున్నాయి. ప్రస్తుత మెదక్ డయాసిస్ ఇంచార్జి బిషప్‌గా రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ ఉన్నారు.

అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు

మహాదేవాలయంగా, ఏసయ్య మందిరంగా, ప్రముక టూరిస్టు ప్లేస్‌గా పేరుగాంచిన మెదక్ చర్చి సందర్శనకు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి సైతం ఏడాది పొడుగునా భక్తులు సందర్శకులు వస్తుంటారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, గవర్నర్‌లు, వివిధ రంగాల ప్రముఖులెందరో మెదక్ చర్చిని సందర్శించి ఊహకందని నిర్మాణ నైపుణ్యాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఏటా డిసెంబరు 25వ తేదీన ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే క్రిస్మస్ వేడుకలు ఇక్కడ ప్రత్యేకమైనవి. ఆరోజు అంగరంగ వైభవంగా జరిగే క్రిస్మస్ వేడుకలు తిలకించేందుకు, పర్వదినాన నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని గురువుల దీవెనలు అందుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఎనిమిది లక్షల నుండి 10 లక్షల వరకు వివిధ ప్రాంతాల నుండి కుల మతాలకు అతీతంగా భక్తులు వస్తారు డిసెంబర్ 25 నుండి జనవరి 2 తేదీ వరకు జరిగే క్రిస్మస్ వేడుకలకు మెదక్ చర్చిలో అంగరంగ వైభవంగా జరుపుతారు .

క్రిస్మస్ వేడుకలకు 500 మందితో పటిష్ట బందోబస్తు
జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

క్రిస్మస్ వేడుకల సందర్భంగా మెదక్ చర్చ్‌కీ భారీ సంఖ్యలో భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. పోలీస్ సిబ్బందిని 4 సెక్టార్‌లుగా, మూడు షిఫ్ట్‌లుగా విభజించి, నిరంతర పర్యవేక్షణలో మొత్తం 496 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు విధులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇందులో డీఎస్పీలు - 4,సీఐలు - 12,ఎస్సైలు - 47,ఏఎస్సైలు - 31,హెడ్ కానిస్టేబుళ్లు - 46,పోలీస్ కానిస్టేబుళ్లు - 185,హోంగార్డులు - 87, 3క్యూఆర్టీ బృందాలు - 51 మంది, 3 రోప్ పార్టీలు - 33 మంది ఉన్నట్లు తెలిపారు.ఈ బందోబస్తును కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల సహాయంతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపకుండా, పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లోనే నిలపాలని సూచించారు. అలాగే తమతో తీసుకువచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి విలువైన వస్తువులు ఇవ్వకూడదని సూచించారు. జాతరలో ఆకతాయిల నియంత్రణ కోసం షీ టీమ్‌లు, మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా చిన్నారులు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. భద్రతలో భాగంగా బీడీ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు మోహరించామని, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. చివరగా జిల్లా ప్రజలకు ఎస్పీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



ఐటీ విభాగంలో పోలీస్ సిబ్బంది ఉత్తమ ప్రతిభ

ప్రతిపక్షం, మెదక్ టౌన్, డిసెంబర్ 24: మెదక్ జిల్లా పోలీస్ సిబ్బంది సీసీటీయన్ఎస్/ఐటీ ఆధారిత వ్యవస్థల అమలులో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావు చేతుల మీదుగా కామెండేషన్ లెటర్స్ , ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా నుంచి ఐటీ కోర్ టీం సభ్యులు అనిల్, ఆర్. అమరనాథ్, టెక్ టీం రైటర్స్ మౌనిక, రాజు తమ సమర్థవంతమైన, నిబద్ధతతో కూడిన సేవలకు గాను ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సీసీటీయన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్ (ట్రాకింగ్ నెట్ వర్క్ & సిస్టమ్స్) మరియు ఐటీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని మెదక్ జిల్లా ఎస్పీ.డి.వి. శ్రీనివాస రావు అభినందించారు.భవిష్యత్తులో కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి పోలీస్ శాఖ పనితీరును మరింత మెరుగుపరచాలని ఎస్పీ సూచించారు.ఇలాంటి గుర్తింపులు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, జిల్లా పోలీస్ విభాగంలో డిజిటల్ పరిపాలనకు మరింత బలాన్ని ఇస్తాయని ఆయన తెలిపారు.



వీహెచ్ పీ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 24 : బంగ్లాదేశ్‌లో అధికార మార్పిడి జరిగిన తర్వాత హిందువులపై దాడులు పెరిగాయని, దీనిని నిరసిస్తూ మెదక్ జిల్లా కేంద్రంలోని స్థానిక రాందాస్ చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రామాలయం నుండి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీగా చేరుకుని చౌరస్తాలో రాస్తారోకో ధర్నా చేపట్టారు. అనంతరం బంగ్లాదేశ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై జరుగుతున్న దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని, అక్కడ హిందూ దేవాలయాలు, వ్యాపార కేంద్రాలు, మహిళలు, ఆస్తులు, ప్రభుత్వ హిందూ ఉద్యోగులు, జర్నలిస్టులు వారి లక్ష్యాలుగా దాడులు చేస్తున్నారని, హిందూ మహిళలను వేధిస్తున్నారని వారు ఆరోపించారు. గత వారం మేమన్సింగ్ జిల్లా భాలుకా ప్రాంతంలో జరిగిన ఒక సంఘటన మొత్తం మానవత్వాన్నే సిగ్గుపడేలా చేసిందన్నారు. సాధారణ హిందూ కార్మికుడు దీపు దాస్‌పై దైవనింద చేశాడనే తప్పుడు ఆరోపణలు మోపారు. అల్పసంఖ్యాకుల మానవ హక్కులపై ఈ విధమైన బహిరంగ ఉల్లంఘన ఏ సంస్కారవంతమైన సమాజంలోనైనా మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన నేరం.అందువల్ల, ఇలాంటి క్రూర జిహాదీ హింసను, పరిపాలనా నిర్లక్ష్యాన్ని ఖండించడానికి, హిందూ వ్యతిరేక హింసను నిలిపివేయాలని డిమాండ్ చేయడానికి, ఈ నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలని కోరడానికి, అలాగే బంగ్లాదేశ్‌లో అల్పసంఖ్యాకులకు భయరహిత మరియు శోషణ, హింస లేని వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ చేయడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో పబ్బ సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు మల్కాజి సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు ఆరేళ్ల అరవింద్ గౌడ్ జిల్లా సహకార దర్శి పిప్పిరి రవీందర్ జిల్లా సేవా ప్రముఖ చేన్న రామచంద్రం జిల్లా సహా కార్యదర్శి రమేష్ నగర ఉపాధ్యక్షుడు పృథ్వి బజరంగ్దళ్ సంయోజక్ మహేష్, శశాంక్. తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- విద్యతోనే సమూల మార్పు
- జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రతిపక్షం, చేగుంట, డిసెంబర్ 24: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. చేగుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మంత్రి వివేక్ తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని చెక్కులు అందజేశారు. గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు మండలానికి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 38 మంది లబ్ధిదారులకు గాను 38 లక్షల పైచిలుకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఇందిరమ్మ రద్దీదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. రెండో విడత మండలానికి 3,500 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయనున్నట్లు వివేక్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు నిర్మించా లన్నదే తమ లక్ష్యం అన్నారు. గత ఏడాది 50 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశామన్నారు. ఉచిత



కరెంటు బస్సు సౌకర్యం అంటే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి తాసిల్దార్ శివప్రసాద్ ఎంపీడీవో చిన్నారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్ కొండాపూర్ సర్పంచ్ రాజిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు. మంత్రి వివేక్ ను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కొండాపూర్ సర్పంచ్ రాజిరెడ్డి సన్మానించారు.



ప్రభుత్వ ఆసుపత్రులు తనిఖీ చేసిన కలెక్టర్

ప్రతిపక్షం,చేగుంట, డిసెంబర్ 24: ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనికి చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు వెటర్నరీ ఆసుపత్రి తాసిల్దార్ కార్యాలయం తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. విధులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బంది హాజరైన వెంటనే ఉదయం రికార్డుల్లో సంతకం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సక్రమంగా అందుతున్నాయా అని పేషెంట్లకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో జయ చంద్రారెడ్డి ఎంపీడీవో చిన్నారెడ్డి తాసిల్దార్ శివప్రసాద్ ప్రభుత్వ వైద్యులు స్థానిక సర్పంచ్ స్రవంతి సతీష్ ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్ పాల్గొన్నారు.



నూతన పాలకవర్గానికి సన్మానం

ప్రతిపక్షం, చేగుంట, డిసెంబర్ 24: చేగుంట మండల కేంద్రంలోని 14వ వార్డులో వార్డు సభ్యులు సుఖేందర్ సమక్షంలో పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్ వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. 14వ వార్డులో సిసి రోడ్లు మురికి కాలువ సమస్య కరెంటు సమస్య తీర్చాలని వార్డు సభ్యులు ఆకుల సికిందర్ తో పాటు కాలనీవాసులు సర్పంచ్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో కామ్మెట్టి రాములు రామిరెడ్డి రమేష్ సంద్రుగు శ్రీకాంత్ ఎర్రమల్లి నాగరాజు చల్లా లక్ష్మణ్ రమేష్ సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.




కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ప్రతిపక్షం, వెంకటాపురం, డిసెంబర్ 24: భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకాల ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, తహసీల్దార్ వేణుగోపాల్, సొసైటీ మాజీ చైర్మన్ చిడెం మోహన్‌రావు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు చిడెం శివ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు బాలసాని వేణు, మన్యం సునీల్, చిట్టెం సాయి, మురళి తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌సొంత డబ్బులతో వాటర్ ప్లాంట్ మరమ్మతులు

ప్రతిపక్షం, చేర్యాల, డిసెంబర్ 24: చేర్యాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గత కొన్ని నెలల నుంచి మినరల్ వాటర్ ప్లాంట్ లోని పనిముట్లు చెడిపోవడంతో.. వాటిని బాగు చేయించకుండా అధికారులు మూసివేశారు. దీంతో ప్రజలు మినరల్ వాటర్ తాగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత కొన్ని నెలల నుంచి వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడంతో రూ,లక్షల విలువైన యంత్రాలు సైతం దెబ్బ తినే ప్రమాదం ఉందని దానికి మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు సర్పంచ్ శెట్టే కొమురయ్య దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ కొమురయ్య తమ సొంత డబ్బులు రూ, 50 వేలతో మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామస్థుల దాహాన్ని తీర్చారు. గ్రామ ప్రజల కోసం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ కు మరమ్మత్తులు చేపట్టడం హర్షనీయమని గ్రామస్తులు కొమురయ్యను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో యువత ముందుండాలని సర్పంచ్ కొమురయ్య పిలుపునిచ్చారు.



కలిసికట్టుగా గ్రామ అభివృద్ధి చేసుకుందాం

- ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి
- ఆకునూరులో తొలి గ్రామ జనరల్ బాడీ సమావేశం

ప్రతిపక్షం, చేర్యాల, డిసెంబర్ 24 : చేర్యాల మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ ఆకునూరు గ్రామ సమగ్ర అభివృద్ధికి పాలకవర్గం సహకారంతో కలిసికట్టుగా ముందుకు వెళ్దామని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశానికి పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ పాలకవర్గం కలిసికట్టుగా పనిచేస్తూ ఎక్కడ కూడా తారతమ్యాలు లేకుండా గ్రామ అభివృద్దే ద్యేయంగా వార్డు సభ్యులకు గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఒక్కొక్కరిగా బాధ్యత తీసుకొని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ కడారి పల్లవిభాస్కర్, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందె లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తిక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి. హైమద్, భూమని భాస్కర్, ఘనపురం బాలనర్సమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్య, స్వర్గం రాజేష్‌కుమార్ లు ఉన్నారు.



సీఎం చంద్రబాబు హామీ మేరకు పాస్టర్లకు రూ.50.10 కోట్లు గౌరవ వేతనం చెల్లించాం. 2024 డిసెంబర్ నుంచి 2025 నవంబర్ వరకు 12 నెలలకు రూ.5వేల చొప్పున 8,427 మంది అకౌంట్లలో డబ్బులు జమ చేశాం. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. ప్రేమ, దయాగుణాన్ని ఇతరులకు పంచాలని క్రీస్తు ప్రజలకు బోధించడమే కాకుండా జీవించి చూపించారు.
- ఏపీ మంత్రి ఫరూక్

ప్రాంతీయం



అరుదైన బ్రెయిన్ ట్యూమర్‌కు చికిత్స

- ఆధునిక రేడియోథెరపీతో రోగి ప్రాణాలు కాపాడిన మలక్‌పేట్ యశోదా వైద్యులు

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 24: అరుదైన వెంట్రిక్యులర్ బ్రెయిన్ ట్యూమర్‌కు క్లిష్టమైన శస్త్రచికిత్సతో పాటు ఆధునిక రేడియోథెరపీ అందించి రోగి ప్రాణాలు కాపాడిన ఘటన మలక్‌పేట్ యశోదా హాస్పిటల్‌లో చోటు చేసుకుంది.సిద్ధిపేటకు చెందిన నిమ్మ సురేష్ (31) కు గత 20 రోజులుగా తీవ్రమైన తలనొప్పి, వాంతులు, సమతుల్యత కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తడంతో వైద్యులను సంప్రదించారు. పరీక్షల్లో ఎడమ లాటరల్ వెంట్రికల్‌లో 3.7 × 4.8 × 3 సెం.మీ. పరిమాణంలో అరుదైన న్యూరోసైటోమా ట్యూమర్ ఉన్నట్లు ఎం ఆర్ ఐ స్కాన్‌లో గుర్తించారు.వైద్యులు 05 జనవరి 2023న క్రానియోటమీ ద్వారా ట్యూమర్‌ను శస్త్రచికిత్స చేసి తొలగించారు. బయాప్సీ, హిస్టోపథాలజీ పరీక్షల్లో ఇది గ్రేడ్-2 న్యూరోసైటోమాగా నిర్ధారణ అయ్యింది. కొంత మిగిలిన ట్యూమర్ భాగం ఉండటంతో రాపిడ్ ఆర్క్ టెక్నిక్ ద్వారా 6000 సి జి వై మోతాదులో 30 ఫ్రాక్షన్లుగా ఆధునిక రేడియోథెరపీ అందించారు. ఈ చికిత్స 31 జనవరి నుంచి 10 మార్చి 2023 వరకు కొనసాగింది.చికిత్సను రోగి సాఫీగా భరించగా, ఎటువంటి నర సంబంధిత సమస్యలు లేకుండా స్థిరంగా కోలుకున్నారు. ప్రస్తుతం సురేష్ సాధారణ జీవితం గడుపుతూ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. కిర్తి రంజన్ మొహంతీ మాట్లాడుతూ, "ఇలాంటి అరుదైన బ్రెయిన్ ట్యూమర్ కేసుల్లో శస్త్రచికిత్స అనంతరం ఖచ్చితమైన రేడియోథెరపీ అత్యంత కీలకం. ఆధునిక సాంకేతికతతో ట్యూమర్‌ను సమర్థంగా నియంత్రించగలిగాం" అని తెలిపారు. యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, అత్యాధునిక అత్యవసర వైద్య సేవలు, ఐ సి యూ, నిపుణులైన సర్జరీ ,ఆంకాలజీ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉండటమే ఇలాంటి క్లిష్ట కేసుల్లో విజయానికి కారణమని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు

- ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి



ప్రతిపక్షం,దౌల్తాబాద్, డిసెంబర్ 24: దుబ్బాక నియోజకవర్గంలో దౌల్తాబాద్, రాయపోల్, మిరుదొడ్డి, తొగుట, చేగుంట, నార్సింగ్, అక్బర్ పేట భూంపల్లి, దుబ్బాక మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తూ, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) ద్వారా సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అలాగే పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని చెప్పారు.దుబ్బాక నియోజకవర్గంలో మొత్తం 56 స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఇది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లు నాణ్యంగా నిర్మాణం అవుతున్నాయని, ఈ పథకం ద్వారా మరింత మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరాలంటే స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభిస్తే తదుపరి దశలో మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు. అలాగే దౌల్తాబాద్, చేగుంటలో డిగ్రీ కళాశాల మంజూరు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని, ఇందిరమ్మ 'గరీబీ హటావో' నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించారని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల అంకితభావ కృషి వల్లనే నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని మంత్రి తెలిపారు. దుబ్బాక ప్రాంతంలో బీఆర్ఎస్ ఓటు శాతం 17 శాతానికి పడిపోయిందని, ఇది కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో మరింత బలమైన అవకాశంగా మారుతుందని వ్యాఖ్యానించారు.

క్రిస్మస్ పండగ సంబరాల్లో మంత్రి వెంకటస్వామి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ పండుగ సంబరాల కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ. క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమం కోసం ఎప్పుడు కృషి చేస్తుందని అన్నారు. ప్రపంచమంతటికి శాంతి క్షమా గుణాలను అందించిన ఏసుక్రీస్తు ను స్మరించుకుంటూ క్రిస్మస్ పండుగ సంబరాల్లో పాలుపంచుకోవడం నాకు చిన్ననాటి నుండి అలవాటని వారిని అనుసరించి క్షమా గుణాన్ని నేర్చుకున్నాను అన్నారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం మీ మధ్యలో క్రిస్మస్ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాలను ప్రజలను దేవుడు దీవించాలని ఆశించారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి క్రైస్తవ సోదరులతో కలిసి క్రిస్మస్ కేకు ను కట్ చేసి క్రైస్తవ సోదరులకు స్వీటు తినిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే ఒక మహిళ కాదు శక్తి

- పీసీసీ అధ్యక్షుడు మహేష్

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 24 : సావిత్రిబాయి పూలే ఒక మహిళ కాదు శక్తి అని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధ వారం జిల్లా కేంద్రం వినాయక్ నగర్ లో సావిత్రిబాయి పూలే విగ్రహ విష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీసీసీ చీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ద్వారా సమన్యాయం చేయాలని బీసీ రిజర్వేషన్ అమలుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అన్నారు. బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్నది కాంగ్రెస్ పార్టీ ప్రధాన అజెండా అన్నారు. గతంలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిన పాలకులు ఇప్పుడు పాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి రిజర్వేషన్లే బలమైన ఆయుధమని పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో కుల గణన చేపట్టి, బీసీలకు తగిన వాటా కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ అమలుకు అవసరమైన చట్టపరమైన అడ్డంకులను తొలగించేందుకు ప్రభుత్వం అన్ని మార్గాలను పరిశీలిస్తోందన్నారు. బీసీల హక్కుల సాధనలో ఎలాంటి రాజీ ఉండదని, ఈ పోరాటంలో పార్టీ శ్రేణులు, బీసీ సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాటల్లో కాదు, చేతల్లో న్యాయం చేస్తుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. దాదాపు 200 సంవత్సరాల క్రితంలో నాగరికత ఏంటి శాస్త్ర సంకేతం అభివృద్ధి ఏంటి ఆనాటి గడ్డు పరిస్థితిలో ధైర్యం చేసి ఆనాడు జమీందారు వ్యవస్థకి వ్యతిరేకంగా తన భర్త జ్యోతిబాపూలతో కలిసి సావిత్రి ఉద్యమాలు చేసిందన్నారు. వారి ఆధ్వర్యంలో విద్యనుభ్యసించిన కాకుండా మహిళలకు విద్యాభ్యాసం చేయాలని సంకల్పించారని అన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. దేశంలో మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. సమాజంలో ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ విద్యే మార్గమని నమ్మి మహిళల కోసం పాఠశాలలు ప్రారంభించారని గుర్తు చేశారు. ఆమె ధైర్యం, సంకల్పం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని షబ్బీర్ అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, మహిళా సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



ఘనంగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 24 : తెలంగాణ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నిజామాబాద్ నగరంలోని ఖలీల్‌వాడి, న్యూ అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సేవ భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధించిన మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో అన్ని మతాల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని మతాలను సమానంగా గౌరవించాలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సామాజికంగా బలమిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



వస్తు మార్పిడితోనే .. పంట ఉత్పత్తులకు అధిక ధరలు

- కరీంనగర్ లో కిసాన్ మేళా ప్రారంభం
- మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, డిసెంబర్ 24: కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో బుధవారం కిసాన్ గ్రామీణ మేళాను మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు. యంత్రాలు సీడ్స్ డైరీ ఆర్గానిక్ స్టోర్స్ ను కూడా వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సంఘటితంగా మారాలని సంఘటితంగా మార్పు ద్వారానే వారి ఉత్పత్తులను వారు వస్తు మార్పిడి చేసి అధిక ధరలకు అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రైతులు తమ భూములను భూసార పరిచయం చేసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వలన అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కొత్త కొత్త ఆవిష్కరణ రైతులు అందుబాటులో తీసుకురావాలని అలాగే అధిక ఉత్పత్తి సాధించే వంగడాలను కూడా రైతులు సాగుబాటు చేసుకోవడం వల్ల అధిక లాభాలు లాభాలు గడిచే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రజలు ఇప్పటికీ కూడా చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని దాని కారణంగానే పట్టణీకరణ నగరికరణ జరుగుతుందని గ్రామ గ్రామాలు కూడా స్వావలమ్మన కేంద్రాలుగా మారాలని అప్పుడే దేశ ఆర్థిక స్థితి కూడా మెరుగవుతుందని తెలిపారు. కిసాన్ జాగరణ అధ్యక్షులు ఈ కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పొలసాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని అన్నారు. అభివృద్ధి పొలాలు గ్రామ ప్రజలకు అందటం లేదని దాని మూలంగా యువత వ్యవసాయ రంగం వైపు ఇతర చేతివృత్తుల పైపు మరలకుండా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల వైపు నగరాలు పట్టణాలకు వలసలు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిణామం రాబోయే రోజుల్లో దుష్పరిమానాలకు దారితీస్తుంది అని తెలిపారు. యువత కూడా వ్యవసాయ రంగం వైపు ఆకస్థితుల ఏవిధంగా జాగ్రత్తపరచడమే ఈ కిసాన్ గ్రామీణ మేళా లక్షణం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, డాక్టర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కొరకు కిసాన్ గ్రామీణ మేళా నిర్వహించడం ఎంతో ఆర్ష నియమని తెలిపారు. కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ డైరీ 12000 సభ్యత్వంతో ప్రారంభమై ఈరోజు లక్షకు పైగా సభ్యులతో తెలంగాణలోనే అత్యధిక పాలు పాల ఉత్పత్తులు వ్యాపారం చేస్తే సంస్థగా ఎదిగింది అని తెలిపారు. రైతులకు పశు పోషణను ప్రోత్సహించాలని ఉద్దేశంతో కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహిస్తున్నారని ఇలాంటి మేళాలు ఇంకా ఎన్నో నిర్వహించి మరి రైతులతో పాటుగా చేపల పెంపకం గొర్రెల పెంపకం డైరీ రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది రైతు నాయకులు ఎంపీ ఓ అధ్యక్షులు పిఎసిఎస్ అధ్యక్షులు వివిధ సంఘాల అధ్యక్షులు మరియు రైతులు పాల్గొన్నారు రైతులను జాగ్రత్తగా అనేక రకాల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు



ప్రత్యేక రాష్ట్రం వస్తే నీటి సమస్య తీరుతుందని అంతా అనుకున్నాం. కానీ కేసీఆర్‌పాలనలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరును ఎండబెట్టారు. కేసీఆర్ వలస వచ్చి పాలమూరు ఎంపీగా, తర్వాత సీఎం అయ్యారు. కానీ పాలమూరుకు నీళ్లు రాలేదు. పదేళ్లలో రూ.వేల కోట్ల ఆస్తులు కూడబెట్టారు. ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు.
- కొడంగల్ సభలో సీఎం రేవంత్



మంచిర్యాల జోన్ పరిధిలో పోలీస్ నాకాబంది

ప్రతిపక్షం, మంచిర్యాల, డిసెంబర్ 24: మంచిర్యాల జోన్ పరిధిలో బుధవారం పోలీస్ నాకాబంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ర్యాష్ డ్రైవింగ్ మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ వాహన ధ్రువీకరణ పత్రాలు పొల్యూషన్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు వాహన చోదకులు ఈ ప్రజా ఏ ప్రదేశాలకు వెళుతున్నారు ఎక్కడి నుండి ఇటు వస్తున్నారు కొత్త వ్యక్తులపై నిఘా ఏర్పాటు పెంచారు మత్తు పదార్థాల తయారీ గంజాయి బెల్ట్ షాపులు తదితర అంశాలను కార్యక్రమం మంచిర్యాల సిపి అంబర్ కిషోర్ఝా ఆదేశాల మేరకు నిర్వహించారు హెల్మెట్ వాడకం ప్రమాదాల నివారణపై అవగాహన వాహన చోదలకు కల్పించారు జీరో ప్రమాదాలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకునేటట్లుగా అధికారులు వాహన చోదలకు అవగాహన కల్పించడం జరిగింది భవిష్యత్తులో ఇదేవిధంగా నేరాలు అరికట్టేందుకు నాకాబంది కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు ప్రజలు తమకు ఈ కార్యక్రమం నిర్వహించేందుకు సహకరించాలని కోరారు కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ ఎసిపి ప్రకాష్ సిఐ ప్రమోద్ రావు ఎస్సైలు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు

దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉండాలి

- క్షేత్ర స్థాయిపై ప్రత్యేక దృష్టి
- హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్




ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్, డిసెంబర్ 24: హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్య, వైద్యం ,వ్యవసాయం , మౌలిక సదుపాయాలు, రోడ్లు, విద్యుత్ ,ఇరిగేషన్ పై అంజి శాఖల అధికారులతో మండల స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు మంత్రి పొన్నం ప్రభాకర్ రెండు రోజులు సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో మాట్లాడారు. పారదర్శకంగా గ్రామీణ ప్రాంతాల వరకు ఈ సేవలు అందించాలన్నారు. మండలాల వారిగా ఎమ్మార్వో , ఎంఈవో, ఎంపిడివో , ఏఎవో లతో అధికారులు సమన్వయం చేసుకుని సమస్యలపై నివేదిక ఇస్తారు..క్షేత్ర స్థాయిలో గ్రామ కార్యదర్శులను విలేజ్ ఆఫీసర్లు , ఆశ వర్కర్లతో, అంగన్వాడీ వర్కర్స్ , హెడ్ మాస్టర్ లతో సమావేశం పెట్టి నివేదిక తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. 10 సంవత్సరాల్లో గత ప్రభుత్వం నియోజకవర్గంలో 250 డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా కట్టలేదు..ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గంలో 3500 మంజూరు చేశామన్నారు. సర్వాయి పాపన్న కోట అభివృద్ధి, మహా సముద్రం గండి, ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, కొత్త చెరువు అభివృద్ధి చేపడుతామన్నారు. కొత్త ప్రజా ప్రతినిధులు వచ్చారు.. టార్గెట్ గా గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయడానికి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామన్నారు. వీటిపై జిల్లా అధికారులు ,రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. జనవరి 1 నుండి నెల రోజుల పాటు జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాల్లో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టాలని అందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందించాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ అధికారులతో జరిగే జూమ్ సమావేశంలో పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుండి రాజధాని వరకు ఉన్న ప్రతి స్కూల్ , కాలేజిలలో రవాణా శాఖ అధికారి స్వయంగా వెళ్లి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల 20 మంది వరకు మరణిస్తున్నారని మరణాల రేటును జీరో కి తగ్గించడమే లక్ష్యంగా అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు ,లారీ ,స్కూల్ బస్ డ్రైవర్లు ,అంబులెన్స్ డ్రైవర్లు ముఖ్యంగా డాక్టర్లను ఇన్వాల్వ్ చేయాలని సూచించారు. బీసీ, ఎస్సీ , ఎస్టీ ,మైనార్టీ సంక్షేమ పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో రోడ్డు భద్రతా ర్యాలీలు, వాక్ థన్ లు , హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు , రిపబ్లిక్ డే వేడుకల్లో రవాణా శాఖ శకటాల ప్రదర్శన ,రంగోలి పోటీలు , క్విజ్ పోటీలు , వ్యాసరచన పోటీలు , సీటు బెల్ట్,కంటి పరీక్షలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు,పాఠశాల బస్సుల భద్రతా తనిఖీలు , పాదచారుల భద్రత అవగాహన , ఓవర్ లోడింగ్ , విద్యార్థులకు వర్క్ షాపులు తదితర కార్యక్రమాలు జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ సమక్షంలో చేయాల్సిన కార్యాచరణ పై చర్చించాలి. చేసిన కార్యక్రమాల ఫోటోలు ,విజువల్స్ విధిగా రవాణా శాఖ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు..సమీక్షా సమావేశంలో రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్,రమేష్ ,శివ లింగయ్య, డిటిసి లు , ఎంవీఐ లు , ఏఎంవీఐ లు పాల్గొన్నారు.



నింగిలోకి ఎల్వీఎం-3 ఎం-6

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 24: భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రస్థానంలో మరో మైలురాయి చేరింది. బుధవారం ఉదయం 8:54 గంటలకు ఎల్వీఎం3 ఎం6 రాకెట్ ప్రయోగాన్ని నిర్వహించింది ఇస్రో. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి అమెరికాకు చెందిన కొత్త తరం కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2ను కక్ష్యలోకి పంపారు. 6,400 కిలోల బరువుగల ఈ భారీ ఉపగ్రహాన్ని మోసుకెళ్లే క్రమంలో నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ఎగిసింది రాకెట్. నిర్దేశిత కక్ష్యలో 15.07 నిమిషాల్లో రాకెట్ మూడు దశలు పూర్తవగానే లో ఎర్త్ ఆర్బిట్ (లియో)లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్సంస్థతో సంయుక్తంగా ఈ ప్రయోగాన్ని నిర్వహించింది ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్. ఈ వాణిజ్య ప్రయోగంతో తన బాహుబలి రాకెట్ ద్వారా ఇస్రో సరికొత్త రికార్డు నెలకొల్పనుంది.

విశ్వ వీక్షణం



ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 24: కాంగ్రెస్ పార్టీలో నాయకత్వంపై గత కొన్నేళ్ల నుంచి చర్చలు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా ఉండగా, రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్షనేతగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ లోక్‌సభ సభ్యుడు ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీశాయి. ఆయన ప్రియాంక గాంధీ వాద్రాను ఇండి కూటమి ప్రధాని అభ్యర్థిగా సూచిస్తూ, ఆమె నాయకత్వాన్ని మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో పోల్చడంలో రాజకీయాలు హీటెక్కాయి. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీ హజ్ కమిటీ చైర్‌పర్సన్ కౌసర్ జహాన్ ఓ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకత్వంపై నేరుగా విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ అయినా, ప్రియాంక గాంధీ అయినా.. వారిద్దరి రాజకీయ స్థాయి ఇప్పుడు ప్రధాని పదానికే కాదు, రాష్ట్రాల్లో పరిమిత సీట్లు సాధించే స్థాయి కూడా లేదన్నారు. ఎవరైనా వాస్తవాలకు దూరంగా ఉండి ముంగేరీలాల్ కలలు కనాలనుకుంటే కనవచ్చు అని కౌసర్ జహాన్ అన్నారు. దేశ ప్రజలు ప్రధానిగా నరేంద్ర మోడీపై విశ్వాసం ఉంచారని, మరికొన్ని సంవత్సరాల వరకు ఈ పదవికి ఎలాంటి ఖాళీ లేదని ఆమె అన్నారు. ఇమ్రాన్ మసూద్ వ్యాఖ్యల ద్వారా కాంగ్రెస్, గాంధీ కుటుంబంలో అంతా సవ్యంగా లేదని తెలుస్తోందని ఆమె అన్నారు. పార్టీ, కుటుంబంలో వేర్వేరు అధికార కేంద్రాలు ఏర్పడ్డాయని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ రాజకీయ కోణం, దిశ ఒకేలా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ కోమాలో ఉందని, తక్షణం రాజకీయ చికిత్స అత్యవసరమని కౌసర్ జహాన్ సెటైర్లు వేశారు.

ప్రియాంక గాంధీకి మద్దతుగా ఇమ్రాన్ బహిరంగ వ్యాఖ్యలు

కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్, బీజేపీ ఆరోపణలకు స్పందించారు. ప్రియాంక గాంధీ బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న హింసపై గతంలో కూడా గళమెత్తారని గుర్తుచేశారు. అలాంటి సందర్భాలలో ప్రియాంక గాంధీ అత్యంత స్పష్టమైన, బలమైన గళం వినిపించారని పేర్కొన్నారు. ప్రియాంక గాంధీని ప్రధాని అభ్యర్థిగా చేస్తే, ఆమె దివంగత ప్రధాని ఇందిరా గాంధీలాగే నిర్ణయాత్మక సమాధానం ఇవ్వగలరని మసూద్ అన్నారు. ఇమ్రాన్ మసూద్ తన వ్యాఖ్యలలో, ఇందిరా గాంధీ దేశ ప్రయోజనాల కోసం పెద్ద నిర్ణయాలు తీసుకుని చరిత్ర సృష్టించినట్లే, ప్రియాంక గాంధీ కూడా భారత్ వ్యతిరేక శక్తులకు గట్టి సమాధానం ఇచ్చే దమ్ము ఉందన్నారు. ప్రియాంక గాంధీ నాయకత్వం దేశానికి వ్యతిరేకంగా కుట్ర చేసేవారికి మళ్లీ అవకాశం ఇవ్వదని, మిత్ర పక్షాలు ఇది గుర్తుంచుకోవాలి అన్నారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఒకే సిద్ధాంతానికి చెందినవారిగా పేర్కొన్నారు.

కీళ్ల నొప్పులు ఉన్నవారికి చలికాలం గడ్డుకాలమనే చెప్పాలి. ఎందుకంటే ఉష్ణోగ్రతలు పడిపోవడంతో శరీరం బిగుసుకుపోతుంది. కీళ్లు గట్టిపడడం, నడిచేందుకు జాయింట్లు సహకరించకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీంతో నొప్పులు ఎక్కువగా ఉంటూ తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటారు. చలికాలంలో అత్యధికంగా వేధించే సమస్యల్లో ఒళ్ళు నొప్పులు ఒకటి.. ముఖ్యంగా ఉదయం నిద్ర లేచే సమయానికి విపరీతమైన ఒళ్ళు నొప్పులు తీవ్రమైన ఇబ్బందికి గురి చేస్తాయి.

అబ్బో చలి



'కీళ్ల నొప్పుల సమస్య' తో బాధపడుతున్నారా?

చలికాలంలో జాగ్రత్తలు, నివారణ



డా. కౌశల్ గోవర్ధన
వైస్ చైర్మన్
శ్రీ రామానుజ సేవా ట్రస్ట్
డా. ధనుంజయ నర్సింగ్ హోమ్
7702417779

దేశవ్యాప్తంగా చలి తీవ్రత బాగా పెరిగింది. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల ప్రజలు వణికిపోతున్నారు.. చలి తీవ్రత రికార్డుస్థాయిలో నమోదవుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే కాక ప్రజలు జలుబు, దగ్గు, జ్వరం వంటి అనేక రకాల సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే కీళ్ల నొప్పులు ఉన్నవారికి చలికాలం గడ్డుకాలమనే చెప్పాలి. ఎందుకంటే ఉష్ణోగ్రతలు పడిపోవడంతో శరీరం బిగుసుకుపోతుంది. కీళ్లు గట్టిపడడం, నడిచేందుకు జాయింట్లు సహకరించకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీంతో నొప్పులు ఎక్కువగా ఉంటూ తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటారు. చలికాలంలో అత్యధికంగా వేధించే సమస్యల్లో ఒళ్ళు నొప్పులు ఒకటి.. ముఖ్యంగా ఉదయం నిద్ర లేచే సమయానికి విపరీతమైన ఒళ్ళు నొప్పులు తీవ్రమైన ఇబ్బందికి గురి చేస్తాయి. చలికాలం వయోధికులకు మరిన్ని చిక్కులు కలిగిస్తుంది. ఆరోగ్యపరంగా ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. వాతావరణంలో ఉష్ణోగ్రత పడిపోవటం వల్ల అప్పటికే ఉన్న మధుమేహం, అధిక రక్తపోటు, గుండెజబ్బులు, కీళ్లనొప్పుల వంటి సమస్యలు ఇంకాస్త ఎక్కువయ్యే ప్రమాదముంది. కాబట్టి ఇవి ఎందుకు ఎక్కువవుతాయో తెలుసుకొని, వయోధికులను మరింత జాగ్రత్తగా కనిపెట్టుకోవటం ఎంతైనా అవసరం. ఒళ్ళు నొప్పుల కారణంగా ఏ పనిలోనూ చురుగ్గా పాల్గొనలేక పోతుంటారు. ఈ క్రమంలోనే కొందరు ఒళ్ళు నొప్పులు తగ్గేందుకు పెయిన్ కిల్లర్స్ ను వాడుతుంటారు.

కానీ అవి ఏ మాత్రం ఆరోగ్యానికి మంచిది కాదు. చలి కాలంలో ఎక్కడ నొప్పి పుట్టినా, దెబ్బతగిలినా తొందరగా తగ్గదు. చలిలో బ్యాక్టీరియా పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. తినే ఆహార వల్ల శరీరం మార్పులకి గురవుతూ ఉంటుంది. మధుమేహం ఉన్నవారికైతే ఈ కాలం కొద్దిగా ఇబ్బందే. చలి వల్ల పంటి నొప్పులు ఒళ్లు నొప్పులు ఎక్కువగా ఉంటాయి. షుగర్ వచ్చిన వాళ్లకి సాధారణంగానే ఎముకల బలం తక్కువ. కాబట్టి వారికి ఒళ్లు నొప్పులు చలికాలంలో మిగిలిన వారికంటే ఎక్కువగా ఉంటాయి... కొంత మందిలో సాధారణంగా ఆటోఇమ్యూన్ డిజార్డర్ వల్ల ఆర్థరైటిస్' సమస్య వస్తుంది చలికాలంలో అది మరింత ప్రభావం చూపుతుంది. ఈ కాలంలో జ్వరం వచ్చినా ఒక పట్టాన తగ్గదు. దాంతో ఒళ్లు నొప్పులు ఎక్కువ అవుతాయి. పిల్లలు ఆటల్లో పడి దెబ్బలు తగిలించుకుంటే ఆ దెబ్బలు తగ్గేందుకు కూడా చాలా రోజులు పడుతుంది.

వాతావరణ మార్పులు :

చలి పెరిగే కొద్దీ, వాతావరణ పీడనం తగ్గుతుంది. ఈ పీడన మార్పు వల్ల కీళ్ల చుట్టూ ఉన్న కండరాలు, స్నాయువులు, లిగమెంట్లు కొద్దిగా ఉబ్బుతాయి. దీని కారణంగా కీళ్లపై ఒత్తిడి పెరగడం వల్ల నొప్పి, పట్టేసినట్టు అనిపిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఈ నొప్పి ఎక్కువగా ఉంటుంది. వాతావరణ పీడనంలో మార్పులు మైగ్రేన్లు, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఫైబ్రోమైయాల్జియా, ఆస్టియో ఆర్థరైటిస్‌ప్రేరిత నొప్పి, వెన్నునొప్పి, న్యూరోపతిక్ నొప్పి వంటి వివిధ రకాల నొప్పికి కారణమవుతాయి National Library of Medicine వారి పరిశోధనలు కూడా పేరుకొన్నాయి...

శరీరంలో రక్త ప్రసరణ తగ్గడం :

చలికి శరీరంలో రక్త సరఫరా నిదానించి ఒళ్లంతా తిమ్మిర్లు, నొప్పులు వస్తాయి. ఈ క్రమంలో ఎక్కువ సమయం కదలకుండా కూర్చోకూడదు, మధ్యలో కాళ్లూ, చేతులను సాగదీస్తూ ఉండాలి.

శరీరం కదలిక లేకపోవడం :

చలి కారణంగా చాలా మంది ఇంట్లోనే ఉండటానికి ఇష్టపడతారు. దీంతో వ్యాయామం లేదా శారీరక శ్రమను తగ్గిస్తారు. శారీరక కదలిక లేకపోవడం వల్ల కండరాలు బలహీనపడి, కీళ్లు బిగుసుకుపోతాయి, ఇది నొప్పులకు దారితీస్తుంది. శీతాకాలంలో మనం కొంచెం ఎక్కువగా చురుగ్గా ఉండాలి.. కొన్ని అధ్యయనాలు ప్రకారం మనం కొంచెం ఎక్కువగా నొప్పిని అనుభవిస్తామని Health University of Utah పేర్కొంది. అలాగే చలితో, కొన్నిసార్లు మన కీళ్లు కొంచెం తక్కువ స్థితిస్థాపకతను కలిగి ఉంటాయని తెలిపింది.

కీళ్ల మధ్యలో ఉండే ద్రవం చిక్కబడటం

కీళ్లకు కందెన వలె పనిచేసే సైనోవియల్ ఫ్లూయిడ్ చలిలో మరింత చిక్కబడుతుంది. దీనివల్ల కీళ్ల కదలిక తగ్గి, నొప్పి, బిగుసుకుపోవడం పెరుగుతుంటుంది. అంతేకాకుండా, చల్లటి వాతావరణానికి ఎముకల్లో ఉండే గుజ్జు గట్టిపడుతుంది కూడా. ఒళ్లు నొప్పులకు ఇది కూడా ఒక కారణం. అందుకే మనం స్నానానికి గోరువెచ్చటి నీళ్లు ఉపయోగిస్తే చాలా మంచి ఫలితం ఉంటుంది.


చలి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- రోజూ 30 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. శరీరాన్ని కదలకుండా ఉంచడం వల్ల చలికాలంలో నొప్పులు మరింత ఎక్కువగా ఉండచ్చు.
- చలికాలంలో నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల ఎప్పటి వ్యర్థాలు అప్పుడే బయటకు వెళ్లిపోతుంటాయి కాబట్టి , దీని వల్ల శరీరం బద్ధకం నుంచి బయటపడి ఉషారుగా ఉండచ్చు...
- శీతాకాలంలో శరీరానికి కావల్సిన దానికంటే సూర్యరశ్మి తక్కువగా అందుతుందని, దీనివల్ల కూడా ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. ఈ క్రమంలో మీ వ్యక్తిగత వైద్యుని సలహా మేరకు డి విటమిన్ మాత్రలు తీసుకోవచ్చు.
- శరీరాన్ని తగినంత వెచ్చగా ఉంచేందుకు లేయర్డ్ దుస్తులు ధరించాలని కొన్ని పరిశోధనలు పేర్కొన్నాయి.
- ఎక్కువ సమయం నిలబడి, కూర్చొని చేసే పనులు అయితే ప్రతి 30 నిమిషాలకు ఒకసారి పొజిషన్ మారుస్తూ ఉండాలి. అలా చేయడం వల్ల కండరాల మీద ఒత్తిడి పడే అవకాశం తగ్గుతుంది.
- విటమిన్ డి, సి, కె అధికంగా ఉండే కమలాలు, క్యాబేజి, పాలకూర, టమాటాలు తరచూ తీసుకుంటే మంచిది. ఇవి శరీరాన్ని ఉత్సాహంగా ఉంచేందుకు తోడ్పడతాయి.
- పెద్ద మొత్తంలో బరువులు ఎత్తినా, ఎక్కువ శ్రమ చేసిన ఆ ప్రభావం కండరాల మీద పడుతుంది, దీంతో ఒళ్లు నొప్పులు వస్తాయి. జిమ్‌లో తక్కువ బరువులు ఉండే వ్యాయామము చేయడం ఆరోగ్యానికి మంచిది..

చలి కాలంలో ఇవి తప్పకుండా పాటించాలి..

- శీతాకాలంలో మంచు, చల్లదనంతోపాటు ప్రమాదాలను కూడా కలిగిస్తుంది. పొద్దుపొద్దునే ఆఫీసులకి వెళ్లేవారు బైక్ నడిపేటప్పుడు జాగ్రత్త వహించాలి.
- మంచుకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోతే... యాక్సిడెంట్స్ జరిగే ప్రమాద ముంటుంది. పిల్లలు ఇనుప వస్తువులతో అటలాడకూడదు.. వాటివల్ల ఏదైనా గాయమైతే త్వరగా తగ్గకుండా సెప్టిక్ అయ్యే ప్రమాదం ఉటుంది.
- ముఖ్యంగా గ్రామాలలో ఉండేవారు.. పొలం పనులు చేసుకునే వాళ్లు గట్లపై జాగ్రత్తగా నడవాలి. మంచుకు పచ్చగడ్డిపై తడిచేరి అడుగు వేస్తే జారీ కిందపడి ఎముకలు విరగవచ్చు..
- నొప్పి విడవకుండా వేధిస్తున్నా, కీళ్లలో వాపు లేదా ఎరుపు తలెత్తినా, నడవటం లేదా పడుకోవటానికి నొప్పి ఇబ్బంది కలిగిస్తున్నా, చేతులు లేదా కాళ్లలో పొడుస్తున్నట్టు గానీ మొద్దుబారినట్టుగానీ అనిపిస్తున్నా వెంటనే మీ వ్యక్తిగత వైద్యుని సంప్రదించాలి...





రాహుల్ గాంధీ మా నేత..

- ఆయనను ప్రధానిని చేయడమే మా అందరి లక్ష్యం
- కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివ కుమార్

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, బెంగళూరు, డిసెంబర్ 24: ప్రియాంక గాంధీని పార్టీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించాలనే డిమాండ్లు వస్తున్నాయన్నాంటూ జరుగుతున్న ప్రచారాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తోసిపుచ్చారు. ఇవన్నీ ఊహాగానాలేనని అన్నారు. రాహుల్ గాంధీనే తమకు, తన పార్టీ కార్యకర్తలకు నాయకుడని చెప్పారు. ప్రధానమంత్రి కావాలనే కోరిక ప్రియాంకగాంధీకి కూడా లేదని, రాహుల్‌ను దేశ ప్రధానిని చేసేందుకు ఆమె కట్టుబడి ఉన్నారని తెలిపారు. 'జరుగుతున్న పరిణామాల గురించి నాకు తెలియదు. మా నేత ఏఐసీసీ అధ్యక్షుడు. మా నాయకుడు విపక్ష నేత రాహుల్ గాంధీ. ప్రియాంక గాంధీ ఏకైక లక్ష్యం దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీని చూడటం' అని బుధవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ డీకే చెప్పారు. కాగా, కర్ణాటకలో నాయకత్వ మార్పు జరుగనుందనే ఊహాగాలను డీకే మరోసారి కొట్టివేశారు. ఏఐసీసీ అగ్రనేతలను ఎవరినీ తాను కలవలేదని, ఉప ముఖ్యమంత్రి పదవిలో తాను హ్యాపీగా ఉన్నానని, పార్టీ కార్యకర్తగా ఉండేందుకే తాను ఇష్టపడతానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు తాము కట్టుబడి ఉంటామని చెప్పారు. కర్ణాటకలో మంత్రివర్గం పునర్వవస్థీకరణపై అడిగినప్పుడు ఆ విషయం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యే చెప్పాలని సమాధానమిచ్చారు.



ఆర్మీ క్యాంప్‌పై కాల్పులు.. అధికారి మృతి

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 24: జమ్ము కశ్మీర్ లోని మిలిటరీ క్యాంప్ లో జరిగిన కాల్పుల ఘటనలో ఓ ఆర్మీ అధికారి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన సాంబా జిల్లాలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. బారి బ్రాహ్మణ క్యాంప్ లో మంగళవారం రాత్రి కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆర్మీకి చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ తీవ్రంగా గాయపడ్డారు. అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆఫీసర్ ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ ఘటనలో ఏదైగా ఉగ్రకోణం ఉందా అనేది తెలియరాలేదు. దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు కాల్పుల ఘటన తర్వాత అదే క్యాంప్‌లోని ఓ జవాన్ కొన్ని ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పారిపోయినట్లు సమాచారం. అతని కోసం గాలింపు చేపట్టినట్లు తెలుస్తోంది.




ఢిల్లీలో నేను ఉండలేను..

- రెండు రోజులకే అలర్జీ వచ్చింది: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 24: దేశంలో అత్యంత కాలుష్య నగరాల్లో దేశరాజధాని ఢిల్లీ మొదటి స్థానంలో ఉంటుంది. అక్కడ ఏటా శీతాకాలం సమయంలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరస్థాయిలో ఉంటాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వాయు కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మూడు రోజులు ఢిల్లీలో ఉంటే.. కాలుష్యం కారణంగా అలర్జీలు వచ్చాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొని మాట్లాడారు. ఢిల్లీలో తీవ్ర కాలుష్యానికి 40 శాతం రవాణా రంగమే కారణమని అంగీకరించారు. కాగా, ఢిల్లీ కాలుష్యంపై గడ్కరీ గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. తాను రాజధాని నగరంలో రెండు లేదా మూడు రోజులకంటే ఎక్కువ ఉండలేనని అన్నారు. 'నేను ఢిల్లీలో రెండు లేదా మూడు రోజులు మాత్రమే ఉండగలను. అంతకుమించి ఉండటం నావల్ల కాదు. ఢిల్లీలో అడుగుపెట్టగానే ఎప్పుడు వెళ్లిపోదామా అనే ఉంటుంది. అందుకే నేను వచ్చేటప్పుడే రిటర్న్ టికెట్స్ కూడా బుక్ చేసుకుంటాను. ప్రజలు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలి. వాహనాలకు వినియోగించే శిలాజ ఇంధనాల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించడం ప్రజలందరి ప్రధాన బాధ్యత' అని అన్నారు.









కోహ్లీ @ 16000 రన్స్

మైలురాయి దాటేసిన విరాట్ కోహ్లీ

స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ మైలురాయిని అతను దాటేశాడు. లిస్టు ఏ వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 16వేల రన్స్ చేసిన క్రికెటర్‌గా కోహ్లీ రికార్డు స్థాపించాడు. విరాట్ కేవలం 330వ ఇన్నింగ్స్‌లో ఆ మైలురాయిని అందుకున్నాడు. విజయ్ హజారా ట్రోఫీ వన్డే టోర్నీలో ఆడుతున్న కోహ్లీ.. ఇవాళ ఆంధ్రాతో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ కొట్టాడు. ఆ క్రమంలో లిస్ట్ ఏ క్రికెట్‌లో 16వేల పరుగుల మైలురాయిని దాటాడు. గతంలో టెండూల్కర్ 391 ఇన్నింగ్స్‌లో ఆ స్కోరు చేశాడు. బెంగుళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న మైదానంలో కోహ్లీ శరవేగంగా రన్స్ రాబట్టాడు. సుమారు 15 ఏళ్ల తర్వాత విజయ్ హజారే టోర్నీలో కోహ్లీ ఆడుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లీ పేరిట గతంలో మంచి రికార్డు ఉన్నది. అతను 13 మ్యాచుల్లో 68 సగటుతో 819 రన్స్ చేశాడు. వీటిల్లో నాలుగు సెంచరీలు, మూడు ఫిఫ్టీలు ఉన్నాయి. టెస్టు, టీ20 క్రికెట్ నుంచి కోహ్లీ రిటైరైన విషయం తెలిసిందే. అయితే జనవరి 11 నుంచి కివీస్‌తో జరగనున్న వన్డే సిరీస్‌పై కోహ్లీ కన్నేసినట్లు తెలుస్తోంది.

574 రన్స్‌తో వన్డేల్లో బిహార్ వరల్డ్ రికార్డు

విజయ్ హజారే ట్రోఫీ వన్డే మ్యాచ్‌లో ఇవాళ బీహార్ జట్టు వరల్డ్ రికార్డు క్రియేట్ చేసింది. లిస్ట్ ఏ మ్యాచ్‌లో అరుణాచల్ ప్రదేశ్‌పై నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 574 రన్స్ చేసింది. లిస్ట్ ఏ మ్యాచుల్లో ఇదే అత్యధిక వన్డే స్కోరు కావడం విశేషం. గతంలో అరుణాచల్ జట్టుపైనే 2022లో తమిళనాడు 2 వికెట్లు కోల్పోయి 506 రన్స్ చేసింది. ఇప్పుడు ఆ స్కోరును బీహార్ జట్టు అధిగమించింది. బీహార్ ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు నమోదు అయ్యాయి. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ చిచ్చర పిడుగులా రెచ్చిపోయాడు. అతను 84 బంతుల్లోనే 190 రన్స్ చేశాడు. దాంట్లో 15 సిక్సర్లు, 16 ఫోర్లు ఉన్నాయి. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన వైభవ్.. కేవలం 36 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అయితే తృటిలో అతను డబుల్ సెంచరీ మిస్సయ్యాడు. వైభవ్ ఇచ్చిన ఊపును మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు కొనసాగించారు. జట్టులోని ఆయుష్ లోహరుకా, సకీబుల్ ఘనిలు కూడా సెంచరీలతో హోరెత్తించారు. ఆయుష్ 56 బంతుల్లో 8 సిక్సర్లు, 11 ఫోర్లతో 116 రన్స్ స్కోరు చేశాడు. నాటౌట్‌గా నిలిచిన షకీబుల్ ఘని కూడా వైభవ్ తరహాలో చెలరేగిపోయాడు. భారీ స్ట్రోక్స్‌తో అలరించాడు. సకీబుల్ 40 బంతుల్లో 12 సిక్సర్లు, 10 ఫోర్లతో 128 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు.a



తాగి ఊగిన బెన్ డక్కెట్

ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఇంగ్లండ్ క్రికెటర్లు ఫుల్లుగా బీర్లు తాగిన ఘటన వైరల్ అవుతున్నది. ఈ ఘటనపై ఆ జట్టు మేనేజింగ్ డైరెక్టర్ రాబ్ కీ స్పందించారు. క్రికెటర్ల ప్రవర్తన గురించి దర్యాప్తు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అయితే రెండవ, మూడవ టెస్టు మధ్య వరుసగా ఆరు రోజుల పాటు ఇంగ్లండ్ క్రికెటర్లు మద్యం సేవించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బ్రిస్బేన్ సమీపంలో ఉన్న రిసార్టు పట్టణం నూసాలో ఇంగ్లండ్ ప్లేయర్లు తాగి తందనాలు ఆడినట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్ క్రికెటర్ బెన్ డక్కెట్ తాగిన మైకంలో ఏం మాట్లాడుతున్నాడో తెలియకుండా పోయింది. ఫుల్లు కిక్కులో రోడ్డు మీదకు వచ్చిన డక్కెట్‌ను ఓ మహిళ ఇంటర్వ్యూ చేసింది. హోటల్‌కు వెళ్లాలంటే ఎలా వెళ్లాలో తనకు తెలియదని డక్కెట్ ఆ వీడియోలో పేర్కొన్నాడు. ఇంగ్లండ్‌కు చెందిన మరో క్రికెటర్ జాకబ్ బేతల్ కూడా తప్పతాగినట్లు ఓ వీడియో వైరల్ అయ్యింది.



వైభవ్ ఊచకోత

15 సిక్సర్లు, 16 ఫోర్లతో 190 రన్స్

వైభవ్ సూర్యవంశీ మళ్లీ చెలరేగాడు. సిక్సర్లు, ఫోర్లతో ఊచకోత కోశాడు. విజయ్ హజారే టోర్నీలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరుగుతున్న వన్డేల్లో సెన్సేషనల్ సెంచరీ కొట్టేశాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డ బీహారీ యువ కెరటం.. కేవలం 84 బంతుల్లో 190 రన్స్ చేసి ఔటయ్యాడు. తాజాగా ముగిసిన అండర్ 19 ఆసియా కప్‌లోనూ సెంచరీతో హోరెత్తించిన వైభవ్.. ఇవాళ రాంచీలో జరుగుతున్న మ్యాచ్‌లో దుమ్మురేశాడు. సూర్యవంశీ ఇన్నింగ్స్‌లో 15 సిక్సర్లు, 16 బౌండరీలు ఉన్నాయి. 226 స్ట్రయిక్ రేట్‌తో వైభవ్ తన పవర్ హిట్టింగ్ ప్రదర్శించాడు. టాస్ గెలిచిన బీహార్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నది. ఫస్ట్ వికెట్‌కు వైభవ్, మంగళ్ ఇద్దరూ కలిసి 158 రన్స్ జోడించారు. ఆ తర్వాత జట్టు స్కోరు 261 రన్స్ వద్ద ఉన్న సమయంలో వైభవ్ వ్యక్తిగతంగా 190 రన్స్ చేసి నిష్క్రమించాడు. 14 ఏళ్ల సూర్యవంశీ బ్యాటింగ్ రికార్డులను తిరగరాశాడు. లిస్టు ఏ మ్యాచుల్లో సెంచరీ చేసిన యువ బ్యాటర్‌గా రికార్డు క్రియేట్ చేశాడతను. వన్డే క్రికెట్‌లో అతి తక్కువ బంతుల్లో 150 రన్స్ చేసిన క్రికెటర్‌గా నిలిచాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ చేసే అవకాశాన్ని తృటిలో చేజార్చుకున్నాడు. తొలి బంతి నుంచే హిట్టింగ్ చేసిన సూర్యవంశీ కేవలం 36 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత 54 బంతుల్లో అతను 150 రన్స్ మార్క్ క్రాస్ చేశాడు. తాజా సమాచారం ప్రకారం బీహార్ 29 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 272 రన్స్ చేసింది.



తప్పు దొర్లింది.. క్షమాపణలు చెబుతున్నా

దండోరా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలపై నటుడు శివాజీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మీడియాతో మాట్లాడారు. ఆ సందర్భంగా ఆయన భావోద్వేగంతో క్షమాపణ చెప్పారు. వేదికపై తాను రెండు అనుచితమైన పదాలు ఉపయోగించినందుకు తీవ్రంగా పశ్చాత్తాపపడుతున్నానని శివాజీ తెలిపారు. స్టేజ్‌పై నుంచి దిగిన వెంటనే తన తప్పు ఎంత పెద్దదో తనకు అర్థమైందని, ఆ మాటలు చెప్పడం పూర్తిగా తప్పేనని ఆయన అంగీకరించారు. ''నేను ఆరోజు స్టేజీ మీద ఉన్న నా తోటి నటీనటులకు, ఆడబిడ్డలకు క్షమాపణలు చెబుతున్నాను. ఆ రెండు పదాలను మాట్లాడకుండా ఉండాల్సింది. జీవితంలో అలా పదాలను ఎప్పుడూ దొర్లలేదు. నేను ఇక్కడకు వచ్చి 30 సంత్సరాలవుతుంది. అన్నేళ్లు పాలిటిక్స్‌లో ఉన్నప్పటికీ ఏరోజు కూడా ఏ మహిళనైనా, పార్టీనైనా హద్దు దాటి మాట్లాడలేదు. అలాంటి భగవంతుడు ఎందుకో అలా చేశాడు. పదాలు అలా దొర్లిపోయాయి. కార్యక్రమం నుంచి బయటకు రాగానే గెస్ట్‌తో అన్నాను. అబ్బాయ్.. దొర్లేశానని అన్నాను. ఆ రెండు పదాలకు మీ అందరికీ సిన్సియర్‌గా క్షమాపణలు చెబుతున్నాను. నేను ఇచ్చిన స్టేట్‌మెంట్‌కు కట్టుబడే ఉన్నాను. దాంట్లో ఎవరికీ భయపడేది లేదు. ఆ రెండు పదాలు మాత్రం అన్‌పార్లమెంటరీ వర్డ్స్. కాబట్టి నా గుండె సాక్షిగా చెబుతున్నాను. నేను 36 గంటలైంది. సరిగ్గా నిద్రపోయి.. నాపై నమ్మకంతో నిర్మాత నాకు అవకాశం ఇస్తే.. ఇలా ఎందుకు జరిగిందని నాలోనే అంతర్మథనానికి లోనయ్యాను. అందుకనే రాలేకపోయాను.

'శంబాల' ఆకట్టుకునేలా ఉంటుంది

హీరోయిన్ అర్చన ఐయ్యర్

ఆది హీరోగా షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభిమోజు నిర్మించిన చిత్రం 'శంబాల : ఏ మిస్టిక్ వరల్డ్'. ఈ మూవీకి యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల సంగీతాన్ని అందించారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటి వరకు 'శంబాల' నుంచి వచ్చిన ప్రతీ కంటెంట్ ఆడియెన్స్‌ని ఆకట్టుకున్నాయి. ఇక ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా హీరోయిన్ అర్చన ఐయ్యర్ మీడియాతో ముచ్చటించారు.

మీ నేపథ్యం ?

నేను తెలుగమ్మాయినే. మాది చిత్తూరు జిల్లానే. కానీ విద్యాభ్యాసం అంతా బెంగళూరులోనే జరిగింది. నా మాతృభాష తెలుగే.

'శంబాల' ప్రీమియర్లకు వస్తున్న రెస్పాన్స్ గురించి చెప్పండి?

'శంబాల'కు మంచి స్పందన వస్తోంది. వేసిన ప్రతీ ప్రీమియర్ హౌస్ ఫుల్ అవుతోంది. చాలా చోట్ల ఆడియెన్స్ భయపడిపోతున్నారు.

దేవి పాత్ర గురించి చెప్పండి?

శంబాల'లో నా పాత్రను ఆడియెన్స్ బాగా ఆదరిస్తున్నారు. నేను కనిపించిన ప్రతీ సారి ఆడియెన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఆదితో నా కాంబినేషన్ సీన్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే చాలా మంది దర్శకులు ఫోన్ చేసి అభినందిస్తున్నారు.

ఆదితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?

ఆదితో వర్క్ చేయడంతో చాలా విషయాల గురించి తెలుసుకున్నాను. ఆయనెంతో డౌన్ టు ఎర్త్. ఎంతో తక్కువ మాట్లాడతారు. అద్భుతంగా నటిస్తారు. చాలా మంచి వ్యక్తి. ఈ ప్రయాణంలో నాకెంతో అండగా నిలబడ్డారు. ఆయనతో మళ్లీ మళ్లీ నటించాలని అనుకుంటున్నాను.

ఆడియెన్స్ అభిరుచి చాలా మారింది కదా?

ప్రస్తుతం ఆడియెన్స్ రెగ్యులర్ చిత్రాల్ని చూడటానికి అంతగా ఇష్టపడటం లేదు. కొత్త కంటెంట్ ఉంటేనే, ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్ ఉంటేనే ఆడియెన్స్ థియేటర్లకు వస్తున్నారు. కరోనా తరువాత ఆడియెన్స్ అభిరుచి మారిపోయింది. నాకు ఇంత మంచి సినిమా, పాత్ర రావడం ఆనందంగా ఉంది.

'శంబాల' ఎలా ఉండబోతోంది?

'శంబాల' ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే ఆ ప్రపంచంలోకి వెళ్తారు. ఇలాంటి చిత్రాన్ని థియేటర్లో చూస్తేనే ఆ వైబ్, ఆ ఫీలింగ్ వస్తుంది. విజువల్‌గా, సౌండ్ పరంగా చాలా గొప్పగా ఉంటుంది. అన్ని రకాల ఎమోషన్స్‌ను టచ్ చేస్తూ తీసిన ఈ చిత్రం ఈ క్రిస్మస్‌కి సరైన ఆప్షన్ అని అనుకుంటున్నాను.

తదుపరి చిత్రాల గురించి చెప్పండి? ఫ్యూచర్‌లో ఎలాంటి పాత్రల్ని ఎంచుకోవాలని అనుకుంటున్నారు?

ప్రస్తుతం పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఫ్యాంటసీ మూవీని చేస్తున్నాం. అది ఓ 500 ఏళ్ల క్రితం జరిగే కథ. చాలా భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఎప్పుడూ కూడా నాకు కంఫర్ట్‌గా ఉండే రోల్స్‌ను ఎంచు



కుంటాను. స్టోరీకి తగ్గట్టుగా పాత్ర డిమాండ్ చేస్తే రొమాంటిక్ సీన్లను కూడా చేస్తాను. ఛాలెంజింగ్ రోల్స్ చేయాలనే కోరిక ఉంటుంది. మంచి చిత్రాలను చేయాలని, మంచి కథల్ని చెప్పాలని అనుకుంటున్నాను.

ఇప్పటి వరకు సినిమా చూసిన వారు మీకు ఇచ్చిన కాంప్లిమెంట్స్ గురించి చెప్పండి?

'శంబాల' ప్రీమియర్లు చూసిన వారంతా కూడా నా పాత్రని చూసి షాక్ అవుతున్నారు. థియేటర్ నుంచి బయటకు వచ్చాక నన్ను చూసే దృక్పథం మారిపోతోంది. ఇలాంటి పాత్రలు కెరీర్‌లో మళ్లీ మళ్లీ రావు. జీవితంలో ఒకేసారి ఇలాంటి పాత్రలు వస్తుంటాయి. నా కెరీర్ ఆరంభంలోనే 'శంబాల' లాంటి చిత్రం, దేవి లాంటి పాత్ర రావడం నా అదృష్టం.



'రిమెంబర్ ది నేమ్'

'మైసా' గూస్ బంప్స్ టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రష్మిక లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మైసాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు రవీంద్ర పుల్లే దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఆకట్టుకున్న టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ల తర్వాత, తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. వణుకు పుట్టించే ఈ టీజర్, మైసా పాత్ర డార్క్ అండ్ ఇంటెన్స్ ప్రపంచాన్ని ప్రజెంట్ చేసింది. కథానాయిక తల్లి గొంతుతో వచ్చే 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే పవర్ ఫుల్ వాయిస్ తో టీజర్ మొదలైయింది. ఈ పాత్ర కోసం రష్మిక మందన్న చేసిన ట్రాన్స్‌ఫర్మేషన్ చూస్తే షాకింగ్ గా అనిపిస్తుంది. ఇది ఆమె కెరీర్‌లోనే అత్యంత రా అండ్ వైలెంట్ క్యారెక్టర్. రక్తం మరకలతో నిండిన రఫ్ లుక్‌లో మైసా పాత్రలో రష్మిక ఫైర్‌లా కనిపించింది. టీజర్ చివర్లో ఆమె చేసే గర్జన, మైసా పాత్రలో దాగున్న ఆగ్రహాన్ని, ఆవేశాన్ని అద్భుతంగా చూపించింది. రవీంద్ర పుల్లే ఈ కథను ఎంతో డెప్త్ తో, అద్భుతంగా హ్యాండిల్ చేశాడు. కథనం ఎక్కడా రాజీ పడకుండా, పూర్తిగా ఇంటెన్స్‌గా సాగుతుందని టీజర్ స్పష్టంగా చెబుతోంది. ముఖ్యంగా, గోండ్ తెగకు చెందిన శక్తివంతమైన మహిళగా రష్మిక పాత్రను చూపించిన విధానం ఇండియన్ సినిమాల్లో అరుదైన, ఫస్ట్‌ఆఫ్‌ఇట్స్‌కైండ్ ప్రయత్నంగా నిలుస్తోంది. ఈ చిత్రంలో ఈశ్వరి రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

'ఫంకీ' తొలి పాట విడుదల

వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం 'ఫంకీ'. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'ధీరే ధీరే' విడుదలైంది. 'ఫంకీ' చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తొలి పాట 'ధీరే ధీరే'కి అద్భుతమైన సంగీతం అందించి, విడుదలైన తక్షణమే శ్రోతల మనసులో చోటు సంపాదించుకునేలా చేశారు. ఈ మధురమైన పాటను సంజిత్ హెగ్డే, రోహిణి సోరట్ ఆలపించగా, దర్శకుడు కె.వి. అనుదీప్ సాహిత్యం అందించడం విశేషం. వినసొంపుగా ఉన్న ఈ 'ధీరే ధీరే' మెలోడి, వినగానే శ్రోతల అభిమాన గీతంగా మారిపోయేలా ఉంది. విశ్వక్ సేన్, కయాదు లోహార్ జోడి పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. పాటలో కొత్తదనం ఉట్టిపడటమే కాకుండా, యువతకు చేరువయ్యేలా ఉంది. భీమ్స్ సిసిరోలియో శైలి సంగీతానికి శ్రోతలలో ఉండే ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా, ఆయన శైలిలో సాగిన ఈ 'ధీరే ధీరే' పాట తక్షణ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.



వడ్డీ కాంతమ్మ

'హైలెస్సో' నుంచి అక్షర గౌడ ఫస్ట్ లుక్

సుడిగాలి సుధీర్ గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ ఈ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ రోజు అక్షర గౌడకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ వడ్డీ కాంతమ్మగా ఆమె ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వడ్డీ కాంతమ్మ గెటప్ లో అక్షరగౌడ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.



Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana - 500013.
Published at h.no. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200